PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 279 | విజయవాడ, మంగళవారం 14 మే 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Tuesday 14 May 2024 | Rs



గుజరాత్ - కోల్‌కతా మ్యాచ్ వర్షార్పణం

- ప్లే ఆఫ్ రేస్ నుంచి గుజరాత్ ఔట్

6

బాలికలదే పైచేయి

- సిబిఎస్ఇ టెన్త్, ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) 10, 12వ తరగతుల్లో బాలికలు పైచేయి సాధించారు. సిబిఎస్ఇ సోమవారం ఫలితాలు విడుదల చేసింది. పదవ తరగతి పరీక్షల్లో 94.75 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలుర కంటే బాలికలు 2.04 శాతం పాయింట్లతో పైచేయి సాధించారు. 12వ తరగతి బోర్డు పరీక్షల్లో 87.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 91.52. కాగా బాలుర ఉత్తీర్ణత శాతం 85.12 శాతంగా ఉంది. బాలుర కంటే 6.40 శాతం అధికంగా బాలికలు ఉత్తీర్ణులయ్యారు. 12వ తరగతి పరీక్షల్లో తిరువనంతపురం 99.91 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో ఉంది. ఆ తరువాత స్థానాల్లో విజయవాడ (99.04), చెన్నై (98.47), బెంగళూరు (96.95) ఉన్నాయి. 77.94 శాతంతో గువహటి అత్యల్పంగా నిలిచింది.

రాష్ట్రంలో భారీగా పోలింగ్

రాత్రి 11.45 గంటలకు 76.5 శాతం
80 శాతం దాటే అవకాశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం రాష్ట్రంలో భారీగా పోలింగ్ నమోదైంది. లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉదయం నుండి రాత్రి పొద్దుపోయేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి కనిపించింది. రాత్రి 11.45 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 76.5 శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి సుమారు 3,500 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో అనేకచోట్ల 100నుండి200 మంది ఓటర్లు క్యూలో ఉన్నారని, కొన్ని చోట్ల అంతకన్నా ఎక్కువమంది ఉన్నారని సిఇఓ మీనా తెలిపారు. ఈ కేంద్రాల్లో కొన్ని చోట్ల రాత్రి 11 గంటలకు కూడా పోలింగ్ జరుగుతోంది. దీంతో పోలింగ్ శాతం భారీగా పెరిగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. 80 శాతం దాటుతుందని అంచనా వేస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని మంగళవారం వెల్లడిస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఓటర్లను ప్రలోభ పెట్టారన్న ఫిర్యాదులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సోమవారం నాడుకూడా వినిపించాయి. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తాజా ఎన్నికల్లో పెద్ద ఎత్తున నగదు పంపిణీ జరిగిన సంగతి తెలిసిందే. అధికార వైసిపితోపాటు, ఎన్‌డిఎ కూటమిలోని టిడిడి,జనసేన, బిజెపిలు భారీగా నగదు పందారంచేశాయి.

బారులు తీరిన మహిళలు..వృద్ధులు

సోమవారం ఉదయం 6.30 గంటల నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు ఓటువేయడానికి తరలివచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల కనిపించిన ఈ దృశ్యాలు చర్చనీయాంశమైనాయి. యువత కూడా ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. మహిళలు, వృద్ధులు, యువత ఈ స్థాయిలో కదలడం ఎవరికి లాభిస్తుందన్న అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ 9 గంటలకు 9.05శాతం నమోదమయింది. 11 గంటలకు 23.10శాతం, మధ్యాహ్నం 1 గంటకు 40.26శాతం, 3కు 55.49శాతం, 5 గంటలకు 68.04శాతం చొప్పున నమోదయింది.

గతంలో ఇలా

2014 సార్వత్రిక ఎన్నికల్లో 78.41శాతం ఓటింగ్ నమోదు కాగా, 2019 ఎన్నికల్లో 79.84శాతం ఓటింగ్ నమోదైంది. 2019లో సాయంత్రం 5గంటలకు 61.16శాతం పోలింగ్‌శాతం నమోదవ్వగా ఈ సారి 68.04శాతం నమోదయింది. దీంతో ఈ సారి పోలింగ్ 80శాతం మించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు ఇవిఎంలు

రాష్ట్రంలో ఎక్కడా రీ పోలింగ్ అవసరం లేదన్న అభిప్రాయం ఎన్నికల వర్గాల్లో వ్యక్తమవుతోంది. మీడియాతో మాట్లాడిన సిఇఓ కూడా ఇదే విషయం చెప్పారు. అయితే, పొద్దుపోయేంత వరకు పోలింగ్ జరుగుతుండటంతో మంగళవారం ఈ విషయమై అధికారికంగా ప్రకటన చేయనున్నారు. ఇవిఎంలను రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టి సీల్ చేస్తారు. సిఎపిఎఫ్ బలగాలకు స్ట్రాంగ్ రూమ్ బాధ్యతల భద్రతను అప్పగించారు. నిరంతరం సిసి కెమెరాల నిఘాతో పటిష్టమైన భద్రతను కల్పించడంతో పాటు, ఏజెంట్లకు కూడా ఈ రూమ్‌ల వద్ద ఉండవచ్చునని ఎన్నికల కమిషన్ వెల్లడించింది.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడలో నాగావళి నదిని దాటుకొని ఓటు వేసేందుకు వెళ్తున్న రెబ్బ గ్రామస్తులు

రీ పోలింగ్ అవసరం లేదు

- ఊహించిన దానికంటే ఓటింగ్ పెరిగింది
- సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా

2

నాల్గవ విడతలో 67శాతానికి పైగా పోలింగ్

- బెంగాల్‌లో చెదురుమదురుగా హింసాత్మక ఘటనలు
- బెంగాల్, ఒరిస్సాల్లో కొన్నిచోట్ల మొరాయించిన ఇవిఎంలు
- పశ్చిమ బెంగాల్‌లో అత్యధికం-జమ్మూ కాశ్మీర్‌లో అత్యల్పం

5

తిరుపతిలో గాల్లోకి కాల్పులు

- పల్నాడులో రబ్బరు బుల్లెట్ల ప్రయోగం

ప్రజాశక్తి- యంత్రాంగం

పోలింగ్ సందర్భంగా రాష్ట్రంలో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం బ్రాహ్మణపల్లి కాలనీలో సిఆర్‌పిఎఫ్ పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. పల్నాడు జిల్లా నర్సరావుపేట లో పోలీసులు లాఠీఛార్జి చేసి రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువులో కూడా అల్లరిమూకలను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. అయితే, ఎటువంటి ప్రాణనష్టమూ లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం బ్రాహ్మణపల్లి కాలనీలో ఘర్షణ పడిన టిడిపి, వైసిపి కార్యకర్తలను అదుపు చేయడానికి ఎన్నికల బందోబస్తులో ఉన్న సిఆర్‌పిఎఫ్ పోలీసులు గాలిలోకి కాల్పులు జరిగారు. రావిళ్లవారిపల్లి, బ్రాహ్మణ కాలనీ దళితవాడ వారిని ఓట్లేయనీకుండా టిడిపి వారు అడ్డుకున్నారనేది వైసిపి వారి ఆరోపణ. ఈ నేపథ్యంలో ఇరు గ్రూపుల వారు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. దీంతో సిఆర్‌పిఎఫ్ పోలీసులు జోక్యం చేసుకున్నారు. అదే జిల్లా సదుం, సోమల గ్రామాల్లో తమ ఏజెంట్లు ఐదుగురిని వైసిపి నాయకులు కిడ్నాప్ చేశారంటూ ఎస్ఐకు టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందన లేకపోవడంతో జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏజెంట్లను అధికారులు వారిని వెతికి బూత్‌ల వద్దకు తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో ఎస్ఐ షేక్షావలిని ఇసి సస్పెండ్ చేసింది.పల్నాడు జిల్లా నర్సరావుపేటలో టిడిపి, వైసిపి మధ్య పరస్పర దాడులు జరిగాయి. పలు పోలింగ్ బూత్‌ల్లో ఏజెంట్ల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దాడులను నివారించేందుకు నర్సరావుపేటలో పోలీసులు లాఠీఛార్జి చేసి రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటన నేపథ్యంలో నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని గృహనిర్బంధంలో ఉంచాలని ఎన్నికల కమిషన్ సూచించింది. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు వైసిపి, టిడిపి గ్రూపులు రాళ్లు రువ్వుకోవడంతో వైసిపికి చెందిన కిలారి కృష్ణతోపాటు మిగతా 2లో

పల్నాడు జిల్లా నరసరావుపేటలో రబ్బరు బుల్లెట్‌లతో కాల్పులు జరుపుతున్న పోలీసు

లోపలి పేజీలో..

ముంబైలో పెను గాలుల బీభత్సం

- భారీ హోర్డింగ్ కూలి తొమ్మిది మంది మృతి
- 60 మందికి పైగా గాయాలు

రఫాలో ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

- గడచిన 24గంటల్లో 57మంది మృతి
- రఫాను వీడిన మూడున్నర లక్షల మందికి పైగా ప్రజలు
- రఫాలో కుప్పకూలనున్న ఆరోగ్య వ్యవస్థ
- జాబాలియా శరణార్థ శిబిరం నుండి వందలాదిమంది తరలింపు

దండకారణ్యంలో ఆగని వేట

- మరో 8 మంది మావోయిస్టుల కాల్చివేత
- మందుపాతర పేలి ఇద్దరు చిన్నారుల మృతి

ప్రజాశక్తి - చర్ల

మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర భద్రతా బలగాలు వేటను ముమ్మరం చేశాయి. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా భమ్రాగఢ్ అటవీ ప్రాంతంలో సోమవారం ఎనిమిదిమంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశారు. ఘటనా స్థలం నుంచి ఒక మహిళా మావోయిస్టు సహా ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. . ఎదురు కాల్పులు జరిగిన ప్రదేశం ఇటు ఛత్తీస్‌గఢ్ అటు మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.. చనిపోయినవారిలో పెరమిలి దళం కమాండర్ వాసు ఉన్నట్లు సమాచారం.

14మంది మావోయిస్టుల అరెస్టు

ఛత్తీస్‌గఢ్, బీజాపూర్ జిల్లాలోని గంగుళూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముట్వెండి, పిడియా అటవీ ప్రాంతంలో 14 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

పేలిన మందుపాతర

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నదికి అవతల ఉన్న బొడ్గా గ్రామంలో బిజిఎల్ (బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్) సెల్ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మరణించారు. గ్రామ సమీపంలోని పొలంలో పిల్లలు ఆడుకుంటూ యుబిజిఎల్‌పై పడటంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భైరంగఢ్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఘటన సమాచారం అందిందని, పరిశీలిస్తున్నామని జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లలో గ్రామస్తులను తెచ్చి చంపేశారని, వారు మావోయిస్టులు కాదని పౌరసంఘాలు విమర్శిస్తున్నాయి.

ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 12 మందీ అమాయకులే

- బీజాపూర్ ఎన్‌కౌంటర్‌పై స్థానిక ప్రజల కథనం

5

జననం నమోదు కాకముందే
మరణ ధ్రువీకరణ పత్రాలు

- గాజాలో ప్రతి 10 నిమిషాలకు ఒక బిడ్డ మృతి

రఫా : గాజాలో నేడు ఎటు చూసినా బాంబు దాడుల్లో చనిపోయిన తల్లుల సమాధులు, ఆ పక్కనే నవజాత శిశువుల సమాధులు వెలుస్తున్న హృదయవిదారక దృశ్యాలే. ఎవరిని కదిపినా కన్నీటి గాథలే. గాజాలో ఇజ్రాయిల్ ఇటీవల జరిపిన వైమానిక దాడిలో ఓ కుటుంబం యావత్తూ చనిపోయారు. మరణించిన తల్లి గర్భం నుండి నెలలు నిండకుండానే డెలివరీ అయిన పసికందు నబ్రీస్ ఉదంతం ఇజ్రాయిల్ అమానుషత్వానికి తిరుగులేని తార్కాణం. ఆ పసికందు తల్లి పాలకు నోచుకునే అవకాశం లేదు. బయటి పాలుపడదామంటే గాజాకు పాలు, నీరు, ఆహారం, మందుల సరఫరాను ఇజ్రాయిల్ పూర్తిగా అడ్డుకోవడంతో ఆ అవకాశమూ లేకపోయింది. దీంతో ఆ నవజాత శిశువు కొద్ది రోజులకే కన్నుమూసింది. ఆ శిశువు మృతదేహాన్ని తల్లి పక్కనే ఖననం చేశారు. గాజాలో మానవ హక్కులను ఇజ్రాయిల్ ఎంతగా కాలరాస్తున్నదో తెలుసుకోడానికి ఈ ఉదంతం ఒక మచ్చుతునక మాత్రమే. ఆసుపత్రులపై ఇజ్రాయిల్ హింసాత్మక దాడులకు తెగబడుతుండడం వల్ల ప్రసూతి వార్డులు పూర్తిగా నేలమట్టమయ్యాయి. దుర్భరమైన పరిస్థితుల్లో కాన్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల మాతా, శిశు మరణాలు అసాధారణమైన రీతిలో పెరిగిపోయాయి.. అక్టోబర్ 7 నుండి ఇప్పటివరకు గాజాలో దాదాపు 20 లక్షల మంది పాలస్తీనియన్లను ఇళ్ల నుండి ఇజ్రాయిల్ బలవంతంగా తరిమేసినట్లు ఐక్యరాజ్యసమితి నివేదికలే చెబుతున్నాయి. బాంబు దాడుల్లో దాదాపు 62 శాతం ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఒక చోట నుంచి మరో చోటికి పాలస్తీనీయులను జాత్యహంకార నెతన్యాహు ప్రభుత్వం తరిమేస్తుండడంతో ఎలాంటి వసతులు లేని తాత్కాలిక గుడారాల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రతి పది నిమిషాలకు ఒక బిడ్డ చనిపోతున్నారు. కొంతమంది నవజాత శిశువులు వారి జననాలను నమోదు చేయకముందే మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేసే దౌర్భాగ్యకర పరిస్థితి నేడు అక్కడ నెలకొంది.

పాలస్తీనాలో తల్లి తన బిడ్డకు తాత్కాలిక గుడారం దగ్గర ఆహారం ఇస్తున్న చిత్రమిది

దేశంలోకి విదేశీ సరుకుల వరద

భారత ఆర్థిక వ్యవస్థపై స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దెబ్బ

ఎగుమతుల కంటే దిగుమతులే ఎక్కువ • విదేశీ సరుకులు 38% పెరుగుదల - ఎగుమతుల వృద్ధి 14 శాతమే

న్యూఢిల్లీ : స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఎగుమతుల్లో వృద్ధి తక్కువగా ఉండగా.. మరోవైపు ఇబ్బడిమబ్బడిగా దిగుమతులు పెరిగాయి. గడిచిన ఐదేళ్లలో ఎగుమతుల వృద్ధి కంటే దిగుమతులు రెట్టింపు అయ్యాయి. గడిచిన 2019-24 ఆర్థిక సంవత్సరాల్లో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) భాగస్వామ్య దేశాల నుండి భారత్‌కు వస్తు దిగుమతులు 38 శాతం పెరిగాయి. భారత్‌తో ఎఫ్‌టిఎ కలిగిన యుఎఇ, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్ తదితర దేశాల నుంచి 2023-24లో 187.92 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ వెల్లడించింది. 2018-19 నాటికి ఈ దిగుమతులు 136.20 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. మరోవైపు ఎఫ్‌టిఎ భాగస్వామ్య దేశాలకు భారత ఎగుమతులు 2023-24లో 14.48 శాతం మాత్రమే పెరిగి 122.72 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2018-19లో 107.20 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఈ పరిణామాలతో మోడీ హయంలోని బిజెపి సర్కార్ పలు దేశాలతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎ) ఆర్థిక వ్యవస్థకు చేటు చేస్తున్నాయని స్పష్టమవుతోంది.

జిటిఆర్ఐ రిపోర్ట్ ప్రకారం.. 2023-24లో యుఎఇకి ఎగుమతులు 18.25 శాతం పెరిగి 35.63 బిలియన్లుగా నమోదయ్యాయి. ఇవి 2018-19లో 30.13 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. కాగా గడిచిన ఆర్థిక సంవత్సరంలో దిగుమతులు 2018-19లో 29.79 బిలియన్లుగా ఉండగా.. 2023-24లో 61.21 శాతం ఎగిసి 48.02 బిలియన్లకు చేరాయి. యుఎఇతో 2022లో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చింది.

ఆస్ట్రేలియాతో 2022 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఆ దేశానికి 2018-19లో 3.52 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉండగా.. 2023-24లో 7.94 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. అదే సమయంలో దిగుమతులు 13.13 బిలియన్లుగా ఉండగా.. 23.06 శాతం పెరిగి 16.16 బిలియన్లగా నమోదయ్యాయి. ఆగ్నేయాసియా 10 దేశాల కూటమి ఆసియన్ బ్లాక్‌కు 2018-19లో 37.47 బిలియన్ల ఎగుమతులు జరగ్గా.. గత ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 శాతం పెరిగి 41.21 బిలియన్లకు చేరుకున్నాయి. దిగుమతులు 34.3 శాతం పెరిగి 59.32 బిలియన్ డాలర్ల నుంచి 79.67 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో దక్షిణ కొరియాకు భారత ఎగుమతులు 36.38 శాతం పెరిగి 4.71 బిలియన్ల నుండి 6.42 బిలియన్లకు చేరాయి. దిగుమతులు 26.12 శాతం పెరిగి 16.76 బిలియన్ల నుండి 21.14 బిలియన్లకు చేరుకున్నాయి. భారత్-దక్షిణ కొరియా మధ్య 2011లో ఎఫ్‌టిఎ అమల్లోకి వచ్చింది. జపాన్‌కు ఎగుమతులు 6.06 శాతం స్వల్పంగా పెరిగాయి. 2018-19లో 4.86 బిలియన్లుగా ఉండగా.. 2023-24లో 5.16 బిలియన్లుగా నమోదయ్యాయి. దిగుమతులు మిగతా 2లో

పిఏజి చేతికి జిపిఎఫ్ డేటా

- వివరాల కోసం రాష్ట్రానికి ఆదేశాలు

3

బస్సుల కొరత

- ప్రజలకు తీవ్ర ఇక్కట్లు
- దూర ప్రాంత సర్వీసులూ లేవు

3

ఓటు హక్కు వినియోగించుకున్న సిఎం జగన్ దంపతులు

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలో ఓటు వేసిన టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు



విజయవాడ లోని గవర్నర్‌పేటలో ఓటుహక్కును వినియోగించుకున్న వి.శ్రీనివాసరావు

గుంటూరు జిల్లా మంగళగిరిలోని లక్ష్మీనరసింహస్వామి కాలనీలోని ఓటు హక్కు వేసిన పవన్ కల్యాణ్, అన్నా లెజినోవా

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఓటు వేసిన దగ్గుబాటి పురంధేశ్వరి



మల్లెలమ్మపల్లెలో ఓటు హక్కును వినియోగించుకున్న కడప ఎంపి అభ్యర్థి షర్మిల, అనిల్

పులివెందులలో ఓటేసిన సిఎం దంపతులు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తమ ఓటు హక్కును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్.భారతి వినియోగించుకున్నారు. పులివెందుల పట్టణంలోని బాకరాపురం 138/129 పోలింగ్ కేంద్రంలో తమ ఓట్లను వేశారు.

అనంతరం మీడియాతో సిఎం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటేయాలని కోరారు. చిన్నారులు, అభిమానులతో వైఎస్ భారతి ఫొటోలు దిగి సందడి చేశారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా నుంచి బయలుదేరి కడప విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ చేరుకున్నారు.

మోడీ నామినేషన్ ర్యాలీకి చంద్రబాబు, పవన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నామినేషన్ సందర్భంగా నిర్వహించనున్న ర్యాలీలో టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ పాల్గొనున్నారు.

వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి తరపున మోడీ మంగళవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పవన్‌కల్యాణ్ సోమవారమే వారణాసికి చేరుకున్నారు. చంద్రబాబు మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి వారణాసికి వెళ్లనున్నారు.

దేశంలోకి విదేశీ సరుకుల వరద

మొదటిపేజీ తరువాయి

38.56 శాతం పెరిగి 12.77 బిలియన్ల నుండి 17.70 బిలియన్లకు చేరుకున్నాయి. భారతదేశం-జపాన్ ఎఫ్‌టిఎ 2011లో అమలు చేయబడింది. "ఈ గణంకాలు భారతదేశ ఎఫ్‌టిఎ గ్లోబల్ వాణిజ్య తీరుతెన్నులను ప్రదర్శిస్తుంది." అని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ డేటా పేర్కొంది.

ఎగుమతుల్లో 17వ స్థానం..

ప్రపంచ వాణిజ్యంలో స్థూల ఎగుమతుల్లో 1.8 శాతం వాటాతో భారత్ 17వ స్థానంలో ఉంది. అత్యధిక దిగుమతుల విషయంలో ప్రపంచ వాణిజ్యంలో 2.8 శాతం వాటాతో 8వ స్థానంలో ఉంది. 2023-24లో భారతదేశ స్థూల సరుకుల ఎగుమతులు 3.11 శాతం తగ్గి 437.1 బిలియన్ డాలర్లకు చేరుకోగా.. దిగుమతులు 5.4 శాతం తగ్గి 677.2 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి

పలుచోట్ల ఘర్షణలు

పలువురికి గాయాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్ర వ్యాపంగా సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో పలుచోట్ల ఘర్షణలు చోటు చేసుకున్నాయి. టిడిపి, వైసిపి నాయకులు,కార్యర్తలు బాహాబాహికి దిగడంతో పలువురికి గాయాలయ్యాయి. కర్నూలు వీకర్‌సెక్షన్ కాలనీలో దొంగ ఓట్లు వేయడానికి కొందరు ప్రయత్నించడంతో టిడిపి నాయకులు అడ్డుకున్నారు. దీంతో టిడిపి, వైసిపి నాయకుల మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. చివరికి దొంగ ఓటు వేయడానికి ప్రయత్నించిన ఐదుగురిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

గన్నవరం నియోజకవర్గం సూరంపల్లి ఫ్లైఓవర్ వద్ద గొడవ పడుతున్న టిడిపి, వైసిపి శ్రేణులు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంలో జరిగిన ఘర్షణలో గాయపడిన వైసిపి కార్యకర్త మల్లాడి చినధర్మారావు

కోనసీమలో చెదురుమదురు ఘటనలు

అమలాపురం మండలం నడిపూడి గ్రామంలోని 13, 14 పోలింగ్ బూత్‌ల వద్ద టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వృద్ధులకు టిడిపి కార్యకర్తలు గుర్తులు చెబుతున్నారంటూ వైసిపి కార్యకర్తలు అడ్డుకోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. కాట్రేనికోన మండలం పల్లాంలో టిడిపి, వైసిపి కార్యకర్తలు రాళ్లు రువ్వుకున్నారు. వైసిపికి చెందిన మల్లాడి చినధర్మారావు, మల్లాడి నరసింహ, మల్లాడి సతీష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కుండలేశ్వరంలో వైసిపి, టిడిపి కార్యకర్తల మద్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోణంగిలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం కార్యకర్తలపై దాడి చేసి వేమురి నాగరాజు గొంతును కత్తితో కోయడంతో అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కృష్ణా జిల్లాలో టిడిపి, వైసిపి బాహాబాహి

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుపై వైసిపి అభ్యర్థి వంశీ గ్రూపు దాడికి ప్రయత్నించారు. తేలప్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉన్న పోలింగ్ బూత్‌ను వెంకట్రావు పరిశీలించి బయటకు వస్తుండగా ఆయన కారుపై ఐదుగురు వ్యక్తులు దాడి చేశారు. విజయవాడ రూరల్ నున్న గ్రామం పోలింగ్ బూత్‌లో వైసిపి ఏజెంట్ ఓట్లు అడుగుతుండడంతో యార్లగడ్డ ప్రశ్నించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ అక్కడి వచ్చారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వెంకట్రావును సూరంపల్లి వైపుకు, వంశీని రామవరప్పాడు వైపుకు వెళ్లిపోవాలని చెప్పారు. సూరంపల్లి ఫ్లైఓవర్ వద్ద మళ్లీ రెండు గ్రూపులు బాహాబాహి తలపడ్డాయి. చెప్పులు, రాళ్లు విసురుకున్నారు.

విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గంలోని కర్ణవానిపాలెం సామాజిక భవనంలో వైసిపి, టిడిపి నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం మోసయ్యపేట పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి నాయకుల మధ్య ఘర్షణ తలెత్తింది. చోడవరం మండలం గౌరీపట్నంలో టిడిపి, వైసిపి కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. అల్లూరి జిల్లాలోని రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి మహిళా కార్యకర్తకు, బిజెపి అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీతకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఫ్యాన్ గుర్తుతో ఉన్న సెల్‌ఫోన్ పౌచ్‌ను వైసిపి మహిళా కార్యకర్త ఉపయోగించడం పట్ల గీత అభ్యంతరం తెలిపారు.

పోలింగ్ ఆఫీసర్‌పై వైసిపి ఏజెంట్ల దాడి

విజయనగరం జిల్లా గజపతినగరం మండలం కొత్త శ్రీరంగరాజపురం పోలింగ్ కేంద్రం(100)లో పోలింగ్ ఆఫీసర్‌పై వైసిపి ఏజెంట్లు దాడి చేశారు. చూపు కనపడకపోవడంతో ఓ వృద్ధురాలు తనకు సహాయంగా మరొకరిని తీసుకువచ్చారు. పిఒ నిరాకరించారు. వైసిపికి ఓటు వేయాలని వృద్ధురాలు చెప్పినా పోలింగ్ అధికారి టిడిపికి ఓటు వేశారు. టిడిపికి ఓటు వేశారని ఆరోపిస్తూ వైసిపి ఏజెంట్లు ఆయనపై మూకుమ్మడిగా దాడి చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొత్స.అప్పలనరసయ్య పోలింగ్ బూత్ వద్దకు చేరుకుని పోలింగ్ నిలిపివేయాలని గొడవకు దిగడంతో రెండు గంటల పాటు పోలింగ్‌కు అంతరాయం కలిగింది.

ఎమ్మెల్యే చెంపపగులకొట్టిన ఓటరు

ఎమ్మెల్యే చెంప దెబ్బ.. తిరిగి కొట్టిన ఓటరు

గుంటూరు జిల్లా తెనాలి రెండో వార్డు ఐతానగర్‌కు చెందిన ఓటరు గొట్టిముక్కల సుధాకర్ తన ఓటును వినియోగించుకునేందుకు ఎన్‌ఎస్‌ఎస్‌ఎం హైస్కూలులోని 115వ పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. అదే సమయంలో ఓటు వేసేందుకు తెనాలి ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్, ఆయన సతీమణి, ఇరువురు కుమారులు వచ్చారు. క్యూలైన్ దాటుకుని ఎమ్మెల్యే పోలింగ్ బూత్‌లోకి వెళుతుండగా సుధాకర్ ప్రశ్నించారు. ఓటు వేసి బయటకు వస్తున్న ఎమ్మెల్యేను సుధాకర్ మరోసారి ప్రశ్నించారు. ఏంటిరా.. అంటూ సుధాకర్ చెంపపగులగొట్టారు ఎమ్మెల్యే. దీంతో ఓటరు తిరిగి ఎమ్మెల్యే చెంప చెళ్ళుమనిపించారు. సుధాకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం ఏట్రావారిపాలెం గ్రామం లోని బూత్ నెంబర్ 134, 135లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్‌రెడ్డి ఓటర్లను ప్రలోభపెట్టే క్రమంలో వైసిపి నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. వైసిపి నాయకులు శ్రీనివాసరెడ్డికి, శేఖర్‌రెడ్డికి గాయాలయ్యాయి.

తిరుపతిలో గాల్లోకి కాల్పులు

కృష్ణా జిల్లా సూరంపల్లి ఫ్లైఓవర్ వద్ద గొడవ పడుతున్న టిడిపి, వైసిపి శ్రేణులు

మొదటిపేజీ తరువాయి

మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు ఇరు గ్రూపులనూ చెదరగొట్టే క్రమంలో పోలింగ్ కేంద్రంలోనే రెండు రౌండ్లు కిందకు కాల్పులు జరిపారు. బుల్లెట్ల ధాటికి కింద పెచ్చులూడి టిడిపికి చెందిన బండారు కృష్ణయ్యతోపాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి.. తెనాలిలో ఓటరుపై దాడి చేసిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. మాచర్లలో జరిగిన ఘర్షణలకు సంబంధించి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఆయన సోదరుడిని, టిడిపి అభ్యర్థి బ్రహ్మారెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. దాచేపల్లి మండలం తంగెడ, కేశానుపల్లి గ్రామాల్లో భారీగా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మాచర్లలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. టిడిపి నాయకుడు కేశవరెడ్డి ఇంటిపై వైసిపి కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు.

ఆయన ఆ సమయంలో ఇంట్లో లేకపోవడంతో ఇంట్లోని సామగ్రి, వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడిలో పరుగులు పెడుతున్న టిడిపి కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు కార్లతో వెంటపడితొక్కించే ప్రయత్నం చేయడంతో ఇరువురు టిడిపి కార్యకర్తలకు కాళ్లు విరిగిపోయాయి. రెంటచింతల మండలం రెంటాలలో వైసిపి వారు పోలింగ్ కేంద్రాలను ఆక్రమిస్తున్నారనే ఆరోపణ నేపథ్యంలో టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అక్కడికి వెళ్లగా ఆయన వాహనాలపై వైసిపి వారు రాళ్లతో దాడులు చేశారు. పోలీసుల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగింది.

బ్రహ్మారెడ్డి అదే గ్రామంలో పోలింగ్ పరిశీలనకు వెళ్లగా మరోసారి ఆయన వాహనాలను వైసిపి వారు ధ్వంసం చేసి వాటికి నిప్పంటించడంతో అవి పూర్తిగా దగ్ధమైంది. రెంటచింతల మండలం పాల్వాయ్ గేటు వద్ద ఎమ్మెల్యేపైనా, ఆయన అనుచరులపైనా రాళ్ల దాడి జరిగింది. కెపి గూడెంలో వైసిపి వారి దాడిలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి తలకు, చేతికి గాయాలయ్యాయి. వెల్దుర్తి మండలంలో వైసిపి, టిడిపి వారి మధ్య ఘర్షణలో పోలీసులు, సెక్టార్ అధికారి గాయపడ్డారు. దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో నాటు బాంబులు విసురుకున్నారు.

అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఓంశాంతినగర్, టైలర్స్ కాలనీలో మాజీ ఎమ్మెల్యేలు జెసి.ప్రభాకర్‌రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలు ఒకేసారి చేరుకోవడంతో ఇరుగ్రూపులు పరస్పరం రాళ్ల రువ్వుకున్నాయి. ఈ దాడుల్లో పెద్దారెడ్డి కారు ధ్వంసమైంది. ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. ఎస్‌పి అమిత్‌బర్దర్ తాడిపత్రికి వచ్చి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎస్‌పి వాహనంపై కూడా రాళ్లురువ్వారు. దీంతో, ఆయన కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామంలో టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామంలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణను అదుపు చేయడానికి ఎస్‌ఐ గోపీనాథ్ వారిపై లాఠీచార్జి చేశారు. ఆ సమయంలో ఇంటి బయట కూర్చుని ఉన్న వృద్ధురాలు ఎస్‌కె జులేఖాబికి లాఠీ తగలడంతో ఆమె తలపై బలమైన గాయమైంది. అన్నమయ్య జిల్లాలో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని దలవాయిలో జనసేన ఏజెంట్ రాజారెడ్డిని వైసిపి నాయకులు కిడ్నాప్ చేయడంతో పోలింగ్ ఆగిపోయింది. ఈ క్రమంలో ఇవిఎంలను ధ్వంసం చేశారు. ఇక్కడ 11 గంటలకు తిరిగి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం కొండూరు పోలింగ్ బూత్ వద్ద మాజీ ఎమ్మెల్సీ బత్యాల కారుపై రాళ్ల దాడి జరిగింది. ఈ దాడిలో ఆయన కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. వైఎస్‌ఆర్ జిల్లా మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలంలోని చిన్న గులవలూరులో వైసిపి నాయకుల దాడిలో టిడిపి ఏజెంట్లు ఉగ్ర నరసింహ, వినోద్‌లను తీవ్ర గాయాలయ్యాయి. నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్లలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిఎన్ బాబుపై ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన అనుచరుల దాడిలో బాబు కారు ధ్వంసమైంది. దీనిపై బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

వైసిపి నాయకుడి దాడిలో గాయపడిన వైఎస్‌ఆర్ జిల్లా చిన్నగులవలూరు టిడిపి ఏజెంట్ ఉగ్ర నరసింహం

నలుగురు మృత్యువాత

వడదెబ్బతో ముగ్గురు, గుండెపోటుతో ఒకరు మొత్తం నలుగురు మృత్యువాత పడ్డాడు. ఓటు వేయడానికి వచ్చి క్యూలో ఉన్న ఇద్దరు, ఓటు వేశాక ఇంటికి వెళ్లాక ఒకరు మృతి చెందారు. వారిలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రామానికి చెందిన పాలూరి పెంటమ్మ (65), పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురానికి చెందిన హిడ్రా బిడ్డిక రాజారావు (55) ఉన్నారు. వీరు క్యూలైనులోనే ప్రాణాలు విడిచారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన మండ్ల నరసింహుడు (70) ఓటు వేసి ఇంటికి వెళ్లాక మృతి చెందారు. గుండెపోటులో మరణించిన వారిలో భీమవరం మండలం యనమదుర్రు గ్రామపంచాయతీ దేగాపురం ప్రాంతానికి చెందిన పిల్లి సువర్ణరాజు (70) ఉన్నారు.

ఐదో దశలో అతివలు అంతంతే..

- మహిళా అభ్యర్థులు 12 శాతం మందే
- ఏడీఆర్ నివేదిక

న్యూఢిల్లీ : ఈనెల 20న జరిగే ఐదో దశలో మొత్తం 695 మంది అభ్యర్థుల్లో 82 మంది మాత్రమే మహిళలు ఉన్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ (ఏడీఆర్) తెలిపింది. ఏడీఆర్ విశ్లేషణ ప్రకారం.. ప్రకారం ఐదో దశలో బరిలోకి దిగిన అభ్యర్థుల్లో కేవలం 12 శాతం మంది మహిళలు ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా కొనసాగుతున్నది. దాదాపు 23 శాతం మంది తమపై క్రిమినల్ కేసులను ప్రకటించుకున్నారనీ, 18 శాతం మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

మొదటి దశ ఎన్నికలలో 135 (8 శాతం మంది) మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, రెండో దశలో 100 (8 శాతం) మహిళా అభ్యర్థులు పోటీ చేశారు. అదేవిధంగా, మూడో దశ ఎన్నికలలో 123 (9 శాతం) మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, నాలుగో దశలో 170 (10 శాతం) మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

ఐదో దశలో పరిశీలనలో ఉన్న 695 మంది అభ్యర్థులలో.. 18 శాతం మంది(122 మంది అభ్యర్థులు)పై హత్య, హత్యాయత్నం, మహిళలపై నేరాలు, ద్వేషపూరిత ప్రసంగాలతో సహ తీవ్రమైన క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పార్టీల వారీగా క్రిమినల్ కేసులను చూస్తే.. ప్రధాన పార్టీలలో ఏఐఎంఐఎం నుంచి నలుగురు అభ్యర్థులలో ఇద్దరు (50 శాతం), ఎస్పీ నుంచి 10 మంది అభ్యర్థులలో నలుగురు (40 శాతం), కాంగ్రెస్ నుంచి 18 మంది అభ్యర్థులలో ఏడుగురు (39 శాతం), శివసేన నుంచి ఆరుగురిలో ఇద్దరు (33 శాతం), బీజేపీ నుంచి నుంచి 40 మంది అభ్యర్థులలో 12 మంది (30 శాతం), తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నుంచి ఏడుగురిలో ఇద్దరు (29 శాతం), ఆర్జేడీ నుంచి నలుగురిలో ఒకరు (25 శాతం), శివసేన (యూబీటీ) నుంచి ఎనిమిది మందిలో ఒకరు (13 శాతం) తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు కలిగి ఉన్నారు. 29 మంది అభ్యర్థులు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులను ప్రకటించారు. 29 మంది అభ్యర్థుల్లో ఒకరు లైంగికదాడికి సంబంధించిన అభియోగాలు (ఐపీసీ సెక్షన్ 376), 10 మంది తమపై ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులను వెల్లడించారు.

ఒక్కో అభ్యర్థి సగటు ఆస్థి రూ.3.56 కోట్లు

33 శాతం మంది అభ్యర్థులు 'కోటీశ్వరులు' (రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆస్తులు కలిగిన వారు)గా ఉన్నారు. ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తి రూ.3.56 కోట్లుగా ఉన్నది. 47 శాతం మంది అభ్యర్థులు తమ అప్పులను ప్రకటించారు. కొంతమందికి పదుల కోట్ల రూపాయల వరకు అధిక రుణ భారం ఉండటం గమనార్హం. అయితే, అభ్యర్థుల విద్యార్హతలు ఆందోళన కలిగిస్తున్నాయి. 42 శాతం మంది 5 నుంచి 12వ తరగతి మధ్య విద్యార్హతలు కలిగి ఉన్నారు. కేవలం 50 శాతం మంది గ్రాడ్యుయేట్లు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్నారు. 26 మంది అభ్యర్థులు డిప్లొమా హోల్డర్లు, 20 మంది కేవలం అక్షరాస్యులు, ఐదుగురు నిరక్షరాస్యులు కావటం గమనార్హం.

ఇవిఎంలు ధ్వంసం చేసిన వారిని బహిష్కరించాలి : వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - వేంపల్లె (వైఎస్ఆర్ జిల్లా)

పోలింగ్ బూత్‌లో ఇవిఎంలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షులు, కడప కాంగ్రెసు ఎంపి అభ్యర్థి షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయ పంచాయతీలోని మల్లెలమ్మపల్లెలో భర్త బ్రదర్ అనిల్‌కుమార్‌తో కలిసి షర్మిల సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు వేయడం ఒక భాధ్యతన్నారు. పాలకులను ఎంచుకొనే హక్కు రాజ్యాంగం మనకు ఇచ్చిందని తెలిపారు. కడప జిల్లా అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. జిల్లాలో జరుగుతున్న దాడులపై ఇసి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. రాజంపేట నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌ను ధ్వంసం చేసిన వైసిపి అభ్యర్థిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కడప ఎంపిగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.



రీపోలింగ్ అవసరం లేదు

- ఊహించిన దానికంటే ఓటింగ్ పెరిగింది
- సిఇఓ ముఖేష్‌కుమార్‌మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రీ పోలింగ్ అవసరం లేదని సిఇఓ ముఖేష్‌కుమార్‌మీనా అన్నారు. సచివాలయం మీడియా పాయింట్‌లో సోమవారం సాయంత్రం ఆరుగుంటల తరువాత ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతపురం, తెనాలి, మాచర్ల ఘటనల్లో అభ్యర్థులను హౌస్ అరెస్ట్ చేశామని చెప్పారు. పుంగనూరుల సంఘటనలో నిందితులను వదిలేసిన ఎస్‌ఐని వెంటనే సస్పెండ్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిందని, ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగిందని, ఊహించినదానికంటే ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారన్నారు. ఫిర్యాదులపై మంగళవారం ఆర్‌ఓలు, పర్యవేక్షకులు సమీక్షిస్తారని సిఇఓ తెలిపారు. సాయంత్రం 5గంటలకు 68.04శాతం పోలింగ్ జరిగిందన్నారు. 275 బ్యాలెట్, 217 కంట్రోల్ యూనిట్‌లు, 600 వివిప్యాడ్‌ల సమస్య వచ్చిందన్నారు. మాచర్లలో 8 కేంద్రాల్లో యంత్రాలు మార్చి మళ్లీ పోలింగ్ నిర్వహించామని సిఇఓ తెలిపారు. కోడూరులో 2, దర్శిలో 2 చోట్ల ఇవిఎమ్‌లు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ కూడా ఓటు లేదనే ఫిర్యాదులు రాలేదన్నారు. అనంతపురం, పల్నాడు, చిత్తూరులో హింసాత్మక ఘటనలు జరుగుతాయని ఇంటెలిజెన్సీ రిపోర్టులు ఉన్నాయని, అందుకు అనుగుణంగానే భద్రతా ఏర్పాట్లు చేశామని సిఇఓ తెలిపారు. పల్నాడులో రెండు పార్టీల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని, మాచర్లలో 8 పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎమ్‌లు , కోడూరులో 2ఇవిఎమ్‌లు ధ్వంసమయ్యాయన్నారు. అన్ని చోట్లా ఇవిఎమ్ చిప్‌లు ధ్వంసం అవ్వలేదన్నారు. గంట గంటకూ పోలింగ్ ఎక్కువగా నమోదవుతోందని, సాయంత్రం 6గంటల తర్వాత కూడా 3,500 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోందన్నారు. రాత్రి 10 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ మొత్తం పూర్తవుతుందని, ఇప్పటికే చాలా బృందాలు పోలింగ్ ముగించుకుని స్ట్రాంగ్ రూమ్‌లకు ఇవిఎమ్‌ల తరలింపు చేస్తున్నామన్నారు. రాజకీయపార్టీల నేతల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లను సీల్ చేస్తామని సిఇఓ పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లోనూ ఉద్యోగులు 90 శాతం పోలింగ్ నమోదయ్యిందన్నారు. ఓటింగ్ ఆలస్యమవుతుందనే ముందుగానే ఊహించి లైటింగ్ ఏర్పాటు చేశామని సిఇఓ ముఖేష్‌కుమార్‌మీనా పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు గుర్తింపుకార్డులు లేకుండా తక్కువ మందిమాత్రమే వచ్చారన్నారు.

ఎబి వెంకటేశ్వరరావు, ఠాకూర్‌పై చర్యలు తీసుకోండి : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు, మాజీ డిజిపి ఆర్‌పి ఠాకూర్‌లపై చర్యలు తీసుకోవాలని వైసిపి డిమాండ్ చేసింది. ఈ మేరకు వైసిపి ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డిలు సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో చాలా మంది ఐపిఎస్ అధికారులకు, డిఎస్‌పిలకు, సిఐలకు ఫోన్‌లు చేసి తెలుగుదేశం పార్టీకి సహకరించకపోతే ఇబ్బందులు పడతారని ఈ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ముస్లిం మహిళ వద్ద ఐడి కార్డును పరిశీలిస్తున్న మాధవీలత

బుర్ఖాలు తొలగించి ముస్లిం ఓటర్ల ఐడీ తనిఖీ

- హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతపై కేసు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత వివాదంలో చిక్కుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఓ పోలింగ్ బూత్‌లో పలువురు ముస్లిం మహిళల బురఖాలను తొలగించాలని కోరి వారి ఓటర్ ఐడిలను ఆమె పరిశీలించారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో అది వివాదాస్పదమైంది. ఈ మేరకు ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్ పాతబస్తీలోని అజాంపూర్‌లో పోలింగ్ బూత్ నెంబర్ 122కు వచ్చిన మాధవీలత అక్కడ కూర్చున్న ముస్లిం మహిళా ఓటర్ల హిజాబ్ తొలగించి వారి ఐడిలను పరిశీలించారు. ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరలయ్యింది. కాగా, మాధవీలతపై ఎన్నికల అధికారులకు ఎఐఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్.. మాధవీలతపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఐపిసి సెక్షన్లతోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టం కింద ఆమెపై మలక్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై మాధవీలత మాట్లాడుతూ.. తాను ఒక అభ్యర్థిని అని, చట్ట ప్రకారం ఫేస్‌మాస్క్‌లు లేకుండా ఐడి కార్డుల వెరిఫికేషన్ చేసే హక్కు అభ్యర్థులకు ఉంటుందన్నారు. మహిళలంటే తనకెంతో గౌరవం అన్నారు. ఎవరైనా దీన్ని ఒక సమస్యగా చూస్తే వారు భయపడుతున్నట్టుగానే అర్థం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

పిఏజి చేతికి జిపిఎఫ్ డేటా

- వివరాల కోసం రాష్ట్రానికి ఆదేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ వివరాలను సేకరించే పనిలో ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం నిమగ్నమైంది. ఈ వివరాలను సాధ్యమైనంత త్వరగా తమకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కూడా అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ వివరాలు ఎందుకు సేకరిస్తున్నారన్నది మాత్రం అధికారులు చెప్పడం లేదు. ప్రధానంగా జిపిఎఫ్ సౌకర్యం పొందే ఉద్యోగుల మాస్టర్ డేటాను పిఏజి అధికారులు కోరుతుండడం, అలాగే ఖాతాలకు సంబంధించి జిపిఎఫ్ సస్పెన్స్ డేటా గణాంకాలు అందించాలని కోరడం చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలు కూడా చెల్లించడం లేదన్న ఆరోపణలు వస్తుండడం, అనేక సందర్భాల్లో ఉద్యోగులు బాహాటంగానే నిరసనలకు దిగడం తెలిసిందే. దీంతో అసలు ఎంతమంది ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలు ఉన్నాయి, ఉద్యోగులు అడ్వాన్సులుగా ఎంత మొత్తం వినియోగించుకున్నారన్నది కూడా స్పష్టమైన గణాంకాలు వెలుగులోకి రావడం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి రాష్ట్రానికి లేఖ రావడం గమనార్హం. ఈ లేఖ ప్రకారం జిపి జిపిఎఫ్ ఉద్యోగులకు చెందిన దాదాపు 85 వేల ఖాతాల వివరాలను పిఏజికి పంపాల్సిఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

జొమాటోకు రూ.175 కోట్ల లాభాలు

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.175 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఇదే త్రైమాసికంలో రూ.188 కోట్ల నష్టాలు చవి చూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఫుడ్ డెలివరీ వ్యాపారం స్థూల ఆర్డర్ విలువ (జిఒవి) 28 శాతం పెరిగి రూ.8,439 కోట్లుగా నమోదయ్యింది. కాగా.. 2023-24లో మొత్తంగా రూ.351 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2022-23లో రూ.971 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన మార్చి త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ రూ.3,562 కోట్లకు చేరింది. 2022-23 ఇదే త్రైమాసికంలో రూ.2,056 కోట్లుగా ఉంది.

ద్రవ్యోల్బణంతో వంటింటి పై భారం..!

- శాఖాహార భోజనం ప్రియం
- రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ వెల్లడి

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండటంతో వంటిల్లుపై భారం పడుతుంది. భోజన వ్యయం పెరిగినట్లు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ డేటాను విడుదల చేసింది. ఆ వివరాల ప్రకారం.. ఈ ఏడాది ఏప్రిల్‌లో కుటుంబాల శాఖాహార భోజనం వ్యయం 8 శాతం పెరిగి రూ.27.4కు చేరింది. గతేడాది ఇదే నెలలో ప్లేట్ వ్యయం రూ.25.4గా ఉందని క్రిసిల్ రిపోర్ట్‌లో పేర్కొంది. మరోవైపు మాంసాహార భోజనం రేటు 4 శాతం తగ్గిందని తెలిపింది. కాగా.. ఉల్లిపాయలు, టమాటా, బంగాళదుంపలతో పాటు కూరగాయలు, పప్పుల ధరలు ఎగిసి పడటంతో శాఖాహార భోజనం ఖర్చు పెరిగిందని తెలిపింది. చికెన్ ధరలు తగ్గడంతో నాన్‌వెజ్ భోజనం ఖర్చు తగ్గిందని పేర్కొంది. శాఖాహారంలో రోటీ, ఉల్లిపాయ, టొమాటో, బంగాళదుంప, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్ ఉండగా.. మాంసాహార భోజనంలో ఇవే పదార్థాలుంటాయి. కేవలం పప్పు స్థానంలో మాంసం, గుడ్లను చేర్చి.. లెక్కిస్తుంది. ఇందులో నూనెలు, వంటగ్యాస్, మసాలాల వ్యయాలను పరిగణలోకి తీసుకుంటుంది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన ఏప్రిల్‌లో బియ్యం, పప్పుల ధరలు వరుసగా 14 శాతం, 20 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు జీలకర్ర, మిరపకాయలు, వంట నూనె ధరలు తగ్గాయి. కాగా.. ఈ ఏడాది మార్చితో పోల్చితే ఏప్రిల్‌లో మాంసాహార ప్లేట్ వ్యయం 3 శాతం పెరిగిందని తెలిపింది. సమీప భవిష్యత్తులో కూరగాయల ధరలు మరింత పెరగొచ్చని క్రిసిల్ రీసెర్చ్ డైరెక్టర్ పుషన్ శర్మ పేర్కొన్నారు. 2023 నవంబర్ నుంచి శాఖాహారం భోజన వ్యయం పెరుగుతుందన్నారు.

భారీ నష్టాల్లోంచి.. తుదకు లాభాలు..

- సెన్సెక్స్ 112 పాయింట్ల ర్యాలీ

ముంబయి : కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 112 పాయింట్ల లాభాలతో 72,776 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 49 పాయింట్లు రాణించి 22,104కు చేరింది. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం తర్వాత పుంజుకున్నాయి. ఉదయం 72,477 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన.. ఓ దశలో 71,866 కనిష్టాన్ని తాకింది. ఇంట్రాడే కనిష్టం నుంచి సెన్సెక్స్ 910 పాయింట్ల మేర పుంజుకోవడం విశేషం. సెన్సెక్స్ 30 సూచీలో ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

ఇవి బ్యాటరీ ధరలు భారం

- రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎండి వెల్లడి

న్యూఢిల్లీ : విద్యుత్ వాహనాల బ్యాటరీల ధరలు అధికంగా ఉన్నాయని రాయల్ ఎన్‌ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ లాల్ అన్నారు. విద్యుత్ మోటార్ సైకిల్ తయారీకి పెద్ద బ్యాటరీలు అవసరమవుతాయన్నారు. ప్రస్తుతం బ్యాటరీల పరిమాణం పరంగా పెద్దగా ఉన్నాయన్నారు. బరువు కూడా ఎక్కువగానే ఉన్నాయన్నారు. దీనివల్ల పెట్రోల్ ద్విచక్ర వాహనాలతో పోలిస్తే ఇవిల వ్యయం బాగా పెరుగుతుందని లాల్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2025 నాటికి తమ తొలి విద్యుత్ మోటార్ సైకిల్‌ను తీసుకొస్తామని ఇది వరకే ప్రకటించినప్పటికీ.. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ మరింత ఆలస్యం కానుందన్నారు. ఇవి మోటార్ సైకిల్ తీసుకొచ్చే ఆలోచన ఉన్నప్పటికీ తాము తొందరపడడం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ ఇవిలకు డిమాండ్ పెద్దగా లేదన్నారు. బ్యాటరీల బరువు తగ్గి, వాటి ధరలు అందుబాటులోకి వచ్చే వరకు ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉండకపోవచ్చన్నారు. అయినప్పటికీ తాము సొంతంగా ఓ ఇవి మోటార్ సైకిల్‌ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా స్పెయిన్‌కు చెందిన స్టార్క్ మోటార్ సైకిల్‌తో మరో ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నామన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179

రిజిష్టర్డు ఆఫీసు: 4/470ఏ (ఓల్డ్), డబ్ల్యు/638/ఏ (న్యూ), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిషూర్, కేరళ-680567
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కూర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. **ఫోన్ నెం.**022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహా-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేదీ
1	గుండాల శేఖర్ గుండాల భాగ్యలక్ష్మి గుండాల చినవెంకయ్య /NHL00310000544/ విజయవాడ	డోర్ నెం.8-294/1, 8-294, డి.నెం.721/2, అసిస్ట్ నెం.386, 387, పంచాయతీ కార్యాలయం దగ్గర, పెనుమాక, యర్రబాలెం రోడ్, నవులూరు, మంగళగిరి, కృష్ణా-522503, ఆం.ప్ర, మెయిన్ రోడ్ , గుంటూరు, పి.ఓ, యర్రబాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్: 522503	22-02-2024 & Rs. 14,69,310/-	10-05-2024

తేది: 14 మే, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం:- ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా:- జి-కార్పొరేషన్ టెక్ పార్క్, కసర్వాడవల్లి, గోడ్‌బందర్ రోడ్డు, థానే, ఎమ్‌హెచ్-400601

డిమాండ్ నోటీసు (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3(1) కింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, U/s 13(2) నోటీసు యొక్క ప్రత్యామ్నాయం సర్వీస్
మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్ఎఫ్ఎల్) నుండి వారు పొందిన క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినందున దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది. మరియు వారి ఖాతాలను ఆర్‌బిఐ కంపెనీ పుస్తకాలలో మార్గదర్శకాల ప్రకారం నాన్-పర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఆ తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద ఎబిహెచ్ఎఫ్ఎల్ డిమాండ్ నోటీసును జారీ చేసింది. ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చివరిగా తెలిసిన చిరునామాకు తద్వారా పైన పేర్కొన్న మొత్తం మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొదలైన వాటిపై కాంట్రాక్టు రేటుతో మరింత వడ్డీతో పాటు మొత్తం బకాయిని తిరిగి చెల్లించమని వారిని కోరడమైనదని డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, (SARFAESI యాక్ట్) లోని రూల్ 3 ప్రకారం డిమాండ్ నోటీసు ప్రచురణ ద్వారా కూడా అందించబడుతోంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత మరియు హామీదారులు/సహ హామీదారుల పేరు మరియు చిరునామా లోను ఖాతా నం.	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం/తేది నాటికి
1	**1. దూపగుంట్ల దుర్గా భావన,** ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-105, ఒకటవ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లేవ్ ఆర్.ఎస్.నం.468/3సి, 468/1డి, ఉషోదయ పబ్లిక్ స్కూల్ వద్ద, కంచికచెర్ల గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణాజిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **2. శ్రీ.పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్,** ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-105, ఒకటవ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లేవ్ ఆర్.ఎస్.నం.468/3సి, 468/1డి, ఉషోదయ పబ్లిక్ స్కూల్ వద్ద, కంచికచెర్ల గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణాజిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **3. దూపగుంట్ల పవన్ కుమార్,** ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-105, ఒకటవ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లేవ్ ఆర్.ఎస్.నం.468/3సి, 468/1డి, ఉషోదయ పబ్లిక్ స్కూల్ వద్ద, కంచికచెర్ల గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణాజిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **4. దూపగుంట్ల దుర్గా భావన,** 3-75, మెయిన్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, జుజ్జూరు గ్రామం, వీరుళ్లపాడు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521181. **5. శ్రీ పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్,** 3-75, మెయిన్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, జుజ్జూరు గ్రామం, వీరుళ్లపాడు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521181. **6. దూపగుంట్ల పవన్ కుమార్,** 3-75, మెయిన్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, జుజ్జూరు గ్రామం, వీరుళ్లపాడు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521181. **7. శ్రీ.పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్,** డో.నం.21, పంచాయతీ కాంప్లెక్స్, వినాయక గుడి ప్రక్కన, కంచికచెర్ల, కంచికచెర్ల ఎస్.ఓ., కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521180. **8. దూపగుంట్ల దుర్గా భావన,** కేరాఫ్. శ్రీ పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్, డో.నం.21, పంచాయతీ కాంప్లెక్స్, వినాయక గుడి ప్రక్కన, కంచికచర్ల, కంచికచెర్ల ఎస్.ఓ., కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521180. Loan Account No. LNVIJPHL-06220135287 &LNVIJPHL-06220135289	03.05.2024	08.05.2024	రూ.31,60,975/- (ముప్పై ఒక్క లక్షల అరవై వేల తొమ్మిది వందల డెభై ఐదు రూపాయలు మాత్రమే) 06.05.2024 వరకు బాకీ ఉన్న ప్రిన్సిపల్, బకాయిలు (పెరిగిన ఛార్జీలతో సహా) మరియు వడ్డీ.

స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణాజిల్లా, కంచికచెర్ల ఎస్ఆర్ఓ, కంచికచెర్ల గ్రామ పంచాయతీ ఏరియా, కంచికచెర్ల గ్రామం వద్ద ఉన్న బేరింగ్ ఎస్‌వై.నం.లు.468/3సి, 468/1డి, స్థలంపై నిర్మించిన "శ్రీనివాస ఎన్‌క్లేవ్" పేరు మరియు శైలిలో అపార్టుమెంట్‌లో ఒకటవ అంతస్తులోని మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-105 ఫ్లాట్ యొక్క ప్లింత్ ఏరియా కొలత 865 చ.అ.లు., ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియా 175 చ.అ.లు., పార్కింగ్ 100 చ.అ.లు. తో అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు విస్తీర్ణం 43 చ.గ.లు. బయట మొత్తం విస్తీర్ణం 1925.65 చ.గ.లు. మరియు మొత్తం స్థలం సరిహద్దులు : **తూర్పు :** కుర్ర కిరణ్ కుమార్ ఆస్తి, **పడమర :** కుర్రా కిరణ్ కుమార్ ఆస్తి, **ఉత్తరం :** 40 అ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం :** నాగవరపు రామారావు మరియు ఇతరుల ఆస్తి. పేర్కొన్న ఫ్లాట్ సరిహద్దులు : **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్, ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.

వడ్డీ మరియు ఖర్చు, ఛార్జీలు, ఖర్చులతో పాటు సదరు మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో చెల్లించవలసిందిగా ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలను మేము ఇందు మూలంగా పిలుస్తున్నాము. విఫలమైనయెడల రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సెక్యూర్డ్ అసెట్స్‌కు వ్యతిరేకంగా ఈ చట్టం యొక్క నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకునే స్వేచ్ఛ మాకు ఉంటుంది.
దయచేసి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌లను అమ్మకం, లీజు చేయకుండా మీరందరూ నిషేధించబడ్డారు. మీ ద్వారా ఏదైనా ఉల్లంఘన జరిగితే SARFAESI చట్టంలోని పేర్కొన్న సెక్షన్ యొక్క సెక్షన్ 29 మరియు/లేదా దీనికి సంబంధించి ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనల కింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయాల్సి వస్తుంది.
దయచేసి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం, ఎబిహెచ్ఎఫ్ఎల్ యొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా అమ్మకానికి లేదా బదిలీకి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా ఎబిహెచ్ఎఫ్ఎల్ కి టెండర్ చేయబడితే, సెక్యూర్డ్ అసెట్ ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా విక్రయించబడదు మరియు ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా సెక్యూర్డ్ అసెట్‌ని బదిలీ చేయడం లేదా విక్రయించడం వంటి తదుపరి చర్యలు తీసుకోబడదు.

తేది: 14.05.2024
ప్రదేశం: కృష్ణ

సం/- అధీకృత అధికారి
(ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

బస్సుల కొరత

- ప్రజలకు తీవ్ర ఇక్కట్లు
- దూర ప్రాంత సర్వీసులూ లేవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలవేళ రాష్ట్రంలో ప్రయాణికులకు బస్సుల కొరత ఏర్పడింది. వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే, ఆర్‌టిసి అధికారులు ఆయా డిపోల్లో ఉన్న బస్సులను ఎన్నికల సామగ్రి, సిబ్బందిని తరలించేందుకు వినియోగించారు. ప్రతి డిపోలోనూ అత్యధిక బస్సులను వీటి కోసమే ఉపయోగించారు. దీంతో ఈ విషయం తెలియని ప్రయాణికులు బస్టాండ్‌లలో, రిక్వెస్ట్ స్టాప్‌లలో గంటల తరబడి వేచి చూశారు. బస్టాండ్‌లలో ఉన్న ఆర్‌టిసి అధికారులు బస్సులు లేవని, ఇప్పుడే రావని.. ఇతర ప్రత్యామ్నాయ మర్గాల ద్వారా గమ్యస్థానాలకు వెళ్లాలంటూ కనీసం ప్రకటన కూడా చేయలేదు. దీంతో ఆర్‌టిసి డిపో అధికారులతో ప్రయాణికులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో అనేక మంది ఇళ్లకు తిరుగుపయనమయ్యారు.

సమయానికి లేని దూర ప్రాంత సర్వీసులు

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఈసారి లక్షలాది మంది ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇతర వర్గాల వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు తరలివచ్చారు. వీరంతా శుక్ర, శని, ఆదివారాల్లో ఇళ్లకు చేరుకున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబయిలలో వివిధ ఉద్యోగాలు, ఉపాధి పనుల్లో నిమగ్నమైన వీరంతా సొంతూళ్లకు క్యూ కట్టారు. అయితే సోమవారంతోనే వీరికి సెలవులు ముగియటం, ఇతరత్రా కారణాలతో ఓటు వేసిన వెంటనే.. వారు ఉద్యోగాలు చేసే ప్రదేశాలకు పయనమయ్యారు. వారి కోసం ఆర్‌టిసి అధికారులు ఎటువంటి స్పెషల్ సర్వీసులు వేయలేదు. ఉన్న సర్వీసులు కూడా సమయానికి రాలేదు. దీంతో విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖతోపాటు రాష్ట్రంలోని ప్రధాన బస్టాండ్లన్నీ దూర ప్రాంతాలకు వెళ్లే వారితో కిటకిటలాడిపోయాయి. మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు వేచి ఉన్నా వీరికి బస్సులు దొరకలేదు. ఓవైపు లగేజీ, మరో వైపు గంటల తరబడి నిలబడటం తదితర కారణాలతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ఆర్‌టిసి సర్వీసులు అనుకున్న సమయానికి రాకపోవటం, వచ్చినా వాటిలో సీట్లు లేకపోవటంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ట్యాక్సీలు, కార్లను ఎంచుకుని, వారికి అధిక మొత్తంలో చెల్లించి మరీ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ గుబులు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

రాష్ట్రంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 'క్రాస్ ఓటింగ్' అభ్యర్థులను కలవరపెడుతోంది. రాష్ట్రంలో అటు పార్లమెంట్‌కు, ఇటు అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరగటంతో ఓటర్లకు రెండు ఓట్లు వేసే అవకాశం వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఓటు ఒక పార్టీ అభ్యర్థికి, ఎంపి ఓటు మరో అభ్యర్థికి వేసే అవకాశం లభించింది. అనేకచోట్ల ఆ తరహాలో పోలింగ్ జరిగిందంటూ వస్తున్న సమాచారం ఎన్‌డిఎ కూటమితో పాటు, వైసిపి అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కూటమిలో జనసేన అభ్యర్థులు పోటీ చేసిన చోట క్రాస్ ఓటింగ్ జరిగిందని చెబుతున్నారు. కొన్ని చోట్ల కూటమి ఓట్లు బదిలీ కాలేదని అంటుండగా, మరికొన్ని చోట్ల పార్టీల కతీతంగా ఒక సామాజిక తరగతికి చెందిన వారందరూ ఆ పార్టీకి ఓటు వేశారని అంటున్నారు. కాకినాడ, మచిలీపట్నం వంటి చోట్ల ఈ పరిస్థితి విజయావకాశాలను సైతం ప్రభావితంచేసేలా ఉందని సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ స్థానాల్లో జనసేకు వేసిన వారు పార్లమెంటుకు వేరే పార్టీకి వేసినట్లు చెబుతున్నారు.

ఒకే రకమైన గుర్తులతో...

జనసేన పోటీలో లేని చోట గాజుగ్లాసును ఎన్నికల కమిషన్ ఫ్రీ సింబల్‌గా ప్రకటించడంతో పలు స్థానాల్లో గందరగోళానికి గురిచేసింది. కొన్ని చోట్ల గ్లాసును పోలిన బక్కెట్, పెన్ హోల్డర్‌ను కేటాయించింది. అలాగే పలు చోట్ల దాదాపుగా ఒకే పేరు గల వారు అభ్యర్థులుగా ఉండడం కూడా అయోమయానికి గురిచేశాయి,

ఇసికి టిడిపి వరుస ఫిర్యాదులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలింగ్ సందర్భంగా జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు టిడిపి వరుస ఫిర్యాదులు చేసింది. శ్రీకాకుళం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గొండు శంకర్‌పై వైసిపి కార్యకర్తలు దాడి చేశారని ఆ పార్టీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు... రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గం వైసిపి కార్యకర్తలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. నరసారావుపేట ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వాహనాలను వైసిపి కార్యకర్తలు ధ్వంసం చేశారని అన్నారు. ఆమదాలవలసలో తమ్మినేని సీతారం సతీమణి వాణిశ్రీ బూత్ ఆక్రమణలకు పాల్పడ్డారని తెలిపారు. ఓడిపోతున్నామనే భయంతో సజ్జల రామకృష్ణారెడ్డి వాస్తవాలను కప్పిపుచ్చి ఎన్నికల కమిషన్‌పై నిందలు వేస్తున్నారని దేవినేని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసేందుకు వైసిపి ప్రయత్నిస్తోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, బిజెపి నేత లంకా దినకర్, జనసేన నేత కెకె శరథ్ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ధనంజయరెడ్డి.. వైసిపి నేతలకు మేలు చేసేలా వ్యవహరించాలంటూ కలెక్టర్లకు సూచనలిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వైఎస్ జగన్ ఫోన్ ద్వారా ఓటర్లకు సందేశం పంపారని టిడిపి రాజ్యసభ మాజీ సభ్యులు కంభంపాటి రామ్మోహన్‌రావు ఆరోపించారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
విజయవాడ బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.
హైదరాబాద్ బ్రాంచ్ చిరునామా: ప్లాట్ నెం.3 నుండి 6, ఫోర్త్ ఫ్లోర్, ఆటో ప్లాజా, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహా-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 30-05-2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం** ద్వారా **సదరు 30-05-2024న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:**టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడుతుంది. **ఇ-వేలం**లో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **29-05-2024న సా.5.00గం.ల వరకు** లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
3.	10514991 & 10687761	శ్రీ.పదాల గోపి, శ్రీమతి పదాల అనురాధ, వర్ధన్ కిరణా	అగ్రిమెంట్ నెం.10687761 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ.2,06,518/- (రూపాయలు రెండులక్షల ఆరువేల ఐదువందల పద్దెనిమిది మాత్రమే) & అగ్రిమెంట్ నెం.10514991 క్రింద మీరుచెల్లించాల్సిన బకాయిలు రూ.13,95,487/- (రూపాయలు పదమూడు లక్షల తొంభైఐదువేల నాలుగు వందల ఎనభైఏడు మాత్రమే) మీరు చెల్లించాల్సిన మొత్తం రూ.16,02,005/- (రూపాయలు పదహారు లక్షల రెండువేల ఐదు మాత్రమే) & 31-01-2022	Rs. 9,95,000/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభైఐదు వేలు మాత్రమే)	Rs. 99,500/- (రూపాయలు తొంభైతొమ్మిదివేల ఐదు వందలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: ఐటం-1: క్రిష్ణ జిల్లా, నున్నా సబ్-రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్నా గ్రామపంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నెం.758/2, సైట్ విస్తీర్ణం 2200చ.గ.లు. సరిహద్దులు: **తూర్పు:** బి భాస్కర్ రెడ్డి ఆస్తి & రోడ్డు, దక్షిణం: జెట్టి సాయిబాబా ఆస్తి, పడమర: సిహెచ్ వెంకటేశ్వర రావు ఆస్తి, ఉత్తరం: వై వెంకట్ రెడ్డి & ఇతరుల ఆస్తి, నివాసిత సైట్ యొక్క 2200చ.గ.లు లేదా 1839.48చ.మీ.ల విస్తీర్ణపు ఈ సరిహద్దుల మధ్య, బ్లాక్ నెం.1లోని 25చ.గ.లు లేదా 20.90చ.మీ.ల ఉమ్మడి సైట్ విస్తీర్ణపు పేర్కొనబడని వాటాకుగాను 1200చ.గ.లు లేదా 1003.32చ.మీ.లలో నిర్మించిననది. **ఐటం-2:** క్రిష్ణ జిల్లా,అసిస్ట్ నెం.3327, డోర్ నెం.14-175/4జిగల 3వ అంతస్తు ఫ్లాట్ నెం.టిఎఫ్-జి, బ్లాక్ నెం.1, "మహేశ్వరి టవర్స్" పేరు మరియు శీర్షినలో నిర్మించిన అపార్ట్ మెంట్ పై పేర్కొన్న ఐటం నెం.1 ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, మెట్లు మరియు ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.టిఎఫ్-హెచ్, ఉత్తరం: ఉమ్మడి కారిడార్. అందుకు సంబంధించిన ఈస్‌మెంట్స్ యొక్క అన్ని హక్కులతోసహా ఉమ్మడి వసతులు అనగా మెట్లు, లిఫ్ట్, నీరు, డ్రైనేజీలోల్లఉమ్మడి హక్కులతోసహా అన్ని వసతులు, ఫిక్సర్లు, ఫిట్టింగులతో 100చ.అ.ల కార్ పార్కింగ్, 20అ.ల ఉమ్మడి ఏరియా, 680చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణపు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-జి పై సరిహద్దుల మధ్య.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
4.	10056428	శ్రీ. బల్లి వికాస్, (రుణగ్రహీత) శ్రీ.బల్లి నాగేశ్వరరావు, (సహ రుణగ్రహీత)	రూ.23,28,905/- (రూపాయలు ఇరవైమూడు లక్షల ఇరవైఎనిమిదివేల తొమ్మిదివందల ఐదు మాత్రమే) & 27-04-2021	Rs. 12,80,000/- (రూపాయలు పన్నెండు లక్షల ఎనభైవేలు మాత్రమే)	Rs. 1,28,000/- (రూపాయలు ఒకలక్ష ఇరవైఎనిమిదివేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూలు: పటనాగులూరు గ్రామం &గ్రామపంచాయతీ, ఆర్.నెం.125/2, సబ్‌డివిజన్ తర్వాత ఆర్ ఎస్ నెం.125/2సి, డోర్ నెం.1-153/ఏ దగ్గర, ఎస్సీ వీధి, రెడ్డిగూడెం మండలం, ఎస్ఆర్ఓ మైలవరం-521 230, కృష్ణ జిల్లా, ఆం.ప్ర లోని ఎక0.33 సెంట్లలో ఎక0.14 సెంట్ల పరిధి, అన్ని సౌలభ్యం హక్కులతో పాటు, ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్‌తో పాటు గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు, **సరిహద్దులు: ఐటమ్ నెం.1:** 150 చదరపు గజాల విస్తీర్ణం, **సరిహద్దులు: తూర్పు:** డ్రైనేజీ కాలువ, **దక్షిణం:** బల్లి ఫ్రాన్సిస్ మరియు ఇతర ఆస్తి, **పడమర:** బస్ షెల్టర్, **ఉత్తరం:** పిఎన్‌జిఎస్‌వై రోడ్, **ఐటమ్ నెం- 2: 150 చదరపు గజాల విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు:** ఆరేటమ్మ కాలువ, **దక్షిణం:** పిఎన్‌జిఎస్‌వై రోడ్, **పడమర:** కొల్లు కొన్నమ్మ స్థలం, **ఉత్తరం:** మిక్కిలి జాన్ స్థలం. **ఐటమ్ నెం.1 & 2, మొత్తం 300 గజాల స్థలం, అందులోని ప్రతిపాదిత నిర్మాణం.**

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
6.	10556840	శ్రీ.బండి శ్రీనివాస్, శ్రీమతి బండి సాయి లక్ష్మి	రూ.9,41,379/-(రూపాయలు తొమ్మిది లక్షల నలభైఒకవేల మూడువందల డెబ్బైతొమ్మిది మాత్రమే) & 12.12.2002	Rs. 4,60,000/- (రూపాయలు నాలుగు లక్షల అరవైవేలు మాత్రమే)	Rs. 46,000/- (రూపాయలు నలభైఆరు వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1991/2019 ఆధారంగా శ్రీ.బండి శ్రీనివాస్ వారిపేరునగల ఆర్‌సి.నెం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఏ ఎల్‌పి నెం.28/2016, ప్లాట్ నెం.27, నందిగామా ఎస్ఆర్ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామపంచాయతీ ఏరియా, ముప్పల గ్రామంలోని 150చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం సరిహద్దులు దిగు విధంగా కలవు: **సరిహద్దులు: తూర్పు:** 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.26 45-0 అడుగులు, **పడమర:** ఇతరుల భూమి 30-0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.28 సరిహద్దు 45-0 అ.లు.ఈ సరిహద్దుల మధ్య 150-0 చ.గజాల విస్తీర్ణం లేదా 125-419 చ.మీ.ల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఓపెన్ ల్యాండ్.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
7.	10605834	చిగురుపాటి శ్రీనివాసరావు గారు. శ్రీమతి చిగురుపాటి శ్రీ భాగ్యలక్ష్మి	Rs. 10,18,623/- ---------------- 12-08-2023	Rs. 7,65,000/- (రూపాయలు ఏడులక్షల అరవైఐదు వేలు మాత్రమే)	Rs. 76,500/- (రూపాయలు డెబ్బైఆరువేల ఐదువందల మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3356/2019 ఆధారంగా శ్రీ సి శ్రీనివాసరావు వారిపేరునగల ముప్పాల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పాళ్ల గ్రామం, చందర్లపాడు మండలం, ఆంధ్రప్రదేశ్, నందిగామ ఎస్ఆర్‌లో పరిధిలోని 150 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.23, ఆర్ఎస్ నెం.225/4, 225/5, ఎల్‌పి నెం.28/2016 మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అ.లు, **పడమర:** రావూరి విశ్వనాథం & ఇతరుల భూమి 30-0 అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.24 సరిహద్దు 45-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.22 సరిహద్దు 45-0 అ.లు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
8.	TCHHL08 03000100 084395	శ్రీ మొదేంటి దుర్గ ప్రసాద్ శ్రీమతి మొండేటి రూపవతి	రూ.29,16,115/-(రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పదహారువేల ఒకవందపదిహేను మాత్రమే) & 15.11.2002	Rs. 24,70,000/- (రూపాయలు ఇరవైనాలుగు లక్షల డెబ్బైవేలు మాత్రమే)	Rs. 2,47,000/- (రూపాయలు రెండు లక్షల నలభైఏడు వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2029/2017 ఆధారంగా శ్రీ.మొండేటి దుర్గప్రసాద్ వారిపేరునగల అంబాపురం గ్రామం, అంబాపురంగ్రామ పంచాయితీ ప్రాంతం, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ఆర్ఎస్ నెం.99/4 & 99/5ఏ, ఆర్ఎల్‌పి నెం.361/2010/విజేఏ, ప్లాట్ నెం.61 డోర్ నెం.1-9 దగ్గరలోని 206.0 చ.గ.ల విస్తీర్ణంలో 36.0చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటుగా 800.0చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "లక్ష్మి శ్రీనివాస టవర్స్", 2వ అంతస్తులోని తూర్పువైపు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2 మొత్తం భాగం మరియు **స్థలానికి సరిహద్దులు: తూర్పు:** డి.రాజగోపాల రాజు మొదలైనవారు ఇతరులకు విక్రయించిన ఆస్తి 34.0 అడుగులు, **దక్షిణం:** పి.వర ప్రసాదమ్మ యొక్క ప్లాట్ నెం.60- 54.6 అడుగులు, **పడమర:** 33.0అ.ల వెడల్పు రోడ్డు 34.0అడుగులు, **ఉత్తరం:** పి.నరేంద్రబాబు యొక్క ప్లాట్ నెం.62-54.6 అడుగులు. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
9.	10147431	శ్రీ ఏవూరి నాగరాజు (రుణగ్రహీత) శ్రీమతి ఏవూరి ఇంద్రజా (సహ-రుణగ్రహీత)	Rs.39,44,870/- & 23.09.2021	Rs. 13,90,000/- (రూపాయలు పదమూడు లక్షల తొంబైవేలు మాత్రమే)	Rs. 1,39,000/- (Rupees (రూపాయలు ఒకలక్షా ముప్పైతొమ్మిది వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్ఎస్ నెం.35/2ఏ1ఏ, 35/2ఏ1బి, 35/2సి1, ఎల్‌పి నెం.53/2016 ఆధారంగా APCRDA విజయవాడ ద్వారా ఆమోదించిన లేఔట్‌కు సంబంధించి 200 చ.గ.ల విస్తీర్ణపు లేఅవుట్ ప్లాన్ ప్లాట్ నెం.203, 150చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం. 204, 200చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం. 212, మొత్త 04 ఓపెన్ ప్లాట్లు 700చ.గ.ల విస్తీర్ణం, **సరిహద్దులు : తూర్పు:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 70-0' అ.లు, **దక్షిణం:** 40-0 అ. వెడల్పు రోడ్డు 90-0' అ.లు, **పడమర:** 40-0 అ.ల వెడల్పు రోడ్డు 70-0' అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.205 &210 యొక్క 90-0 అడుగులు.డపేర్కొన్న సరిహద్దుల పరిధిలో 700చ.గ.లు లేదా 585.29 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీగాఉన్న సైట్‌తో పాటు దానికి అనుబంధించబడిన హక్కులు మరియు హక్కులు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
10.	10229198	శ్రీ కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి కొలగాని వీరనాగమ్మ (సహ రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	Rs. 5,45,000/- (రూపాయలు ఐదులక్షల నలభైఐదు వేలు మాత్రమే)	Rs. 54,500/- (రూపాయలు యాభైనాలుగువేల ఐదువందలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్ఎస్ నెం.35/2ఏ1ఏ, 35/2ఏ1బి, 35/2సి1, ఎల్‌పి నెం.53/2016 ఆధారంగా APCRDA విజయవాడ ద్వారా ఆమోదించిన లేఔట్‌కు సంబంధించి 248.75 చ.గ.ల విస్తీర్ణపు లేఔట్ ప్లాన్ ప్లాట్ నెం.207 మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.208, **దక్షిణం:** ప్లాట్ నెం.206, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతర ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 248.75 చ.గ.లు లేదా 207.97 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న సైట్‌తో పాటు దానికి అనుబంధించబడిన హక్కులు మరియు హక్కులు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
11.	10124413	శ్రీ ఎస్ కోటేశ్వరరావు శ్రీమతి ఎస్ పుష్పలత	రూ.20,72,293/-(రూపాయలు ఇరవైలక్షల డెబ్బైరెండువేల రెండువందల తొంబైమూడు మాత్రమే) & 12.10.2022	Rs. 17,00,000/- (రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే)	Rs. 1,70,000/- (రూపాయలు ఒకలక్షా డెబ్బైవేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.12939/2017 ఆధారంగా శ్రీ.సంకబత్తుల కోటేశ్వర రావు వారి పేరునగల కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట పరిధిలోని భీమవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, వత్సవాయి మండలంలోని రిఫరెన్స ఆర్‌సి నెం.సిఏజి5-10/2013 తేది.02.04.2015, టిఎల్‌పి నెం.141/2015/ఆర్ క్రింద ఆమోదిత డి.టి.సి.పి.లేఔట్ నెం.3217/138/2015/ఆర్3 ప్రకారం ప్లాట్ నెం.115, ఆర్.ఎస్ నెం.లు 327/1బి, 2, 3, 328/1(పి), 2ఏ1, 2ఏ2, 2బి మరియు 330/2ఏ(పి) & 327/2లోని ఎక 2.00 సెంట్లలోని 516చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:**33-0 అ.ల వెడల్పు రోడ్డు 99-0 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.138,137,136లోని ఆస్తి 99-0అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.128లో ఆస్తి 47-0 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.124లోని ఆస్తి 47-0 అ.లు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
12.	10134363	శ్రీమతి నల్లాని చక్రవర్తులు సౌజన్య శ్రీ రాజమణికంఠ కె	రూ.25,99,363/-(రూపాయలు ఇరవైఐదు లక్షల తొంబైతొమ్మిదివేల మూడువందల అరవైమూడు మాత్రమే) & 14.04.2022	Rs. 17,10,000/- (రూపాయలు పదిహేడు లక్షల పదివేలు మాత్రమే)	Rs. 1,71,000/- (రూపాయలు ఒకలక్షా డెబ్బైఒకవేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూలు-ఏ: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం ఉప జిల్లా, ఇబ్రహీం పట్నం మండలం, గుంటుపల్లి గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం.119/2, ప్లాట్ నెం.4 సైట్ యొకక 246.8 చ.గ.లు. **సరిహద్దులు: తూర్పు:** 33' అ.ల వెడల్పు రోడ్డు-40.4 అ.లు, **దక్షిణం:** రామ కృష్ణ నగర్-55.0అ.లు, **పడమర:** ఎం విరమణకు చెందిన ప్లాట్ నెం.3-40.4 అ.లు, **ఉత్తరం:** జిఆర్ సుబ్రమణ్యంకు చెందిన ప్లాట్ నెం.5-55.0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య 246.8చ.గ.లు లేదా 206.35 చ.మీ.ల విస్తీర్ణంలో 49.2చ.గ.లు లేదా 41.1 చ.మీ.ల విస్తీర్ణంలో పేర్కొనబడని ఉమ్మడి వాటా. **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్-ఏ ఆస్తి అపార్టుమెంట్లు "బాలాజీ టవర్స్" పేరుతో &శైలిలో నిర్మించబడ్డాయి, ఆ ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్1లో, రెండవ అంతస్తులోఉంది. **సరిహద్దులు: తూర్పు:** ఈ ఫ్లాట్ మరియు ఎస్ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఓపెన్ టు స్కై & ఉమ్మడి కారిడార్, **పడమర:** బాల్కనీ, ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్, మెట్లు పై సరిహద్దులు ఎస్ఎఫ్-1కు సంబంధించి 875 చ.అ.ల ప్లింత్ ఏరియా, 150 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 20 చ.అ.ల పార్కింగ్, అన్ని సౌకర్యాలు, ఫిక్చర్‌లు, ఫిట్టింగ్‌లు, స్టెయిర్ కేస్ వంటి సాధారణ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులతో పాటు వాటికి సంబంధించిన అన్ని సౌలభ్యాల హక్కులతో పాటు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
13.	TCHHL04 54000100 071861	శ్రీ ప్రసాద్ కొత్తుల్లి శ్రీమతి ధనలక్ష్మి కొత్తుల్లి	Rs. 30,33,305/- (రూపాయలు ముప్పైలక్షల ముప్పైమూడువేల మూడువందల ఐదు మాత్రమే) & 11.05.2022	Rs. 15,30,000/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పైవేలు మాత్రమే)	Rs. 1,53,000/- (రూపాయలు ఒకలక్షా యాభైమూడు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ:షెడ్యూలు-ఏ: కృష్ణా జిల్లా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ తూర్పు, గుణదలఎస్ఆర్ఓ,విజయవాడ రూరల్ మండలం, నిడమనూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్ఎస్ నెం.149/7సైట్ యొక్క 484 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నస్థలం **సరిహద్దులు: తూర్పు:** కె గాంధీ ఆస్తి, **దక్షిణం:** బి సాంబశివరావు ఆస్తి, **పడమర:** ఎన్.సాంబశివ రావు ఆస్తి, **ఉత్తరం:** గ్రామ పంచాయితీ రోడ్డు. ఈ సరిహద్దుల మధ్య మొత్తంలో 36.00 చ.గ.లు లేదా 30.10 చ.మీ.ల విస్తీర్ణంలో పేర్కొనబడని వాటా విస్తీర్ణం 484 చ.గ.లు లేదా 404.66 చ.మీ.లు. **షెడ్యూలు-బి:** పైన పేర్కొన్న మొత్తం ఏ షెడ్యూల్ ఆస్తి అపార్ట్‌మెంట్లు "సాయి కృష్ణ రెసిడెన్సీ" పేరు మరియు శైలిలో నిర్మించబడ్డాయి, ఆ ఫ్లాట్ నంబర్ ఎస్ఎఫ్.1లో గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తులు, 2వ అంతస్తులో కలదు. **సరిహద్దులు: తూర్పు:** బాల్కనీ మరియు ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఎస్ఎఫ్1 & ఎస్ఎఫ్.2 మధ్య జాయింట్ గోడ, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్ 4 మరియు ఉమ్మడి కారిడార్. పై సరిహద్దుల మధ్య ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-1, 2వ అంతస్తు, 750 చదరపు అ.ల ప్లింత్ ఏరియా, 100చ.అ.ల బాల్కనీ ప్రాంతం, 120చ.అ.ల ఉమ్మడి ఏఏరియా, 80చ.అ.ల కార్ పార్కింగ్, అన్ని సౌకర్యాలు, ఫిక్చర్‌లు, ఫిట్టింగ్‌లు, మెట్లు, ఉమ్మడి కారిడార్, లిఫ్ట్, నీరు, డ్రైనేజీ వంటి సాధారణ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులతో పాటు వాటికి సంబంధించిన అన్ని హక్కులతో పాటు.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
14.	10421835	శ్రీ వరద కోటేశ్వర రావు శ్రీమతి వరద లోక కళ్యాణి	రూ.9,83,782/-(రూపాయలు తొమ్మిది లక్షల ఎనభైమూడువేల ఏడువందల ఎనభైరెండు మాత్రమే) & 15.11.2022	Rs. 6,85,000/- (రూపాయలు ఆరులక్షల ఎనభైఐదు వేలు మాత్రమే)	Rs. 68,500/- (రూపాయలు ఆరవైఐదువేల ఐదువందలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5689/2018 ఆధారంగా శ్రీ.వరద కోటేశ్వర రావు వారిపేరునగల రావికంపాడు శివారులోని షేర్ ఎండి పేట్, జగ్గయ్యపేట మండలం, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట, కృష్ణా జిల్లాలోని "సిద్ధార్థ టౌన్‌షిప్', ఎల్‌పి నెం.49/2016/విజేఏ, ప్లాట్ నెం.31, సర్వే నెం.56లోని సైట్ యొక్క ఎక 11.50 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: **సరిహద్దులు: తూర్పు:** 40అ.లవెడల్పు రోడ్డు-36 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.30-50 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.55-36 అ.లు, **ఉత్తరం:**ప్లాట్ నెం.32లో స్థలం-50 అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో 200 చదరపు గజాల ఓపెన్ ప్లాట్.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారిబిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

గమనిక: ఆస్తుల ఇ-వేలం అనునది 30-05-2024న మ.2.00గం.లు నుండి మ.3.00గం.ల మధ్య ప్రతి 10నిమిషాల పరిమిత పొడిగింపుతో పోర్టల్: http://bankauctions.in/ **ద్వారా చేపట్టబడును.**

నియమ& నిబంధనలు: 1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు గాంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3)** బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేలు మాత్రమే). **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్‌అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున **బ్రాంచ్ చిరునామా** వద్ద చెల్లుబడు నట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయిం మేరకు ఆఫర్ ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది.

6) కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపివేయబడవచ్చు/ వాయిదావేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో స్థిరాస్తి 22-05-2024న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవుదినమైనచో, 15వ రోజన తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. ఆస్తి పన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12)** ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, **మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నెం.605ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కో-ఆర్డినేటర్లు శ్రీ.అరిజిత్ కుమార్ దాస్, నెం.814 2000725, 8142000066, 8142000062, ఇమెయిల్:** arijit@bankauctions.in **మరియు ఇమెయిల్:** info@bankauctions.in **లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal@tatacapital.com, **అధీకృత అధికారి, మొబైల్ నెం: 8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/tltuu లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15)** దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి: https://www.tatacapital.com/property-disposal.html

దయచేసి గమనించండి: ఈ ఆస్తి యొక్క అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
తేది: 14-05-2024

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

తీర్పు నిక్షిప్తం

ఎన్నికల యజ్ఞంలో కీలక ఘట్టమైన పోలింగ్ సోమవారం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ, 175 శాసనసభ స్థానాల్లో కొన్ని హింసాత్మక సంఘటనలు, అక్కడక్కడ కొద్దిపాటి ఉద్రిక్తతలు మినహా ఓటింగ్ సజావుగా జరిగింది. ఎక్కడా రీపోలింగ్ అవసరం ఉండకపోవచ్చని ఎన్నికల సంఘం ప్రాథమికంగా పేర్కొంది. పోలింగ్ కేంద్రం స్థాయి నుంచి పూర్తి సమాచారం వచ్చాక గాని నిర్దిష్టత రాదు. రాష్ట్రంలో భిన్న వాతావరణం ఉందని, చాలా చోట్ల తీవ్ర ఎండలు లేదంటే పిడుగులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలున్నప్పటికీ, పోలింగ్ కేంద్రాల వద్ద ఇ.సి. సరైన సదుపాయాలు అంతగా కల్పించనప్పటికీ... ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల ఉన్న విశ్వాసాన్ని, గౌరవాన్ని, చైతన్యాన్ని తెలియజేస్తుంది. ఈ తడవ ఇవిఎంల మొరాయింపు, తమ ఓట్లు జాబితాల్లో లేవన్న ఫిర్యాదులు గతంతో పోల్చితే తక్కువే. ఎ.పి. వ్యాప్తంగా 4.14 కోట్ల ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, మహిళా ఓటర్లు 2.10 కోట్లు కాగా పురుషులు 2.02 కోట్లు. పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం ఒక విశేషం కాగా పోలింగ్ కేంద్రాల వద్ద స్త్రీలు బారులు తీరడం అంతకంటే పెద్ద విశేషం. పోలింగ్ సమయం సాయంత్రం ఆరు గంటలకు ముగియగా, అప్పటికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశాన్ని ఇ.సి. కల్పించింది. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 3,500 పోలింగ్ కేంద్రాల్లో క్యూలో ఉన్న వారి ఓటింగ్ పూర్తయ్యేసరికి రాత్రి పదిగంటలు దాటవచ్చు.

ఈ మారు పోలింగ్ శాతం పెరుగుతుందని ఇ.సి. ఆశిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో 78.41 శాతం ఓట్లు పోలయ్యాయి. 2019లో 79.64 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పుడు రాత్రి ఎనిమిది గంటలకు 68.12 శాతం ఓటింగ్ జరిగింది. తుది అంకెలు వచ్చేసరికి పోలింగ్ 80 శాతం క్రాస్ అవుతుందని ఇ.సి. చెబుతోంది. గతం కంటే పోలింగ్ శాతం కొంత తగ్గుతుందన్న వాదనలూ తెరమీదికొచ్చాయి. కాగా ఓటింగ్ సరళిపై రాజకీయ పార్టీలు ఎవరికి తోచినట్లు వారు భాష్యాలు వల్లిస్తున్నాయి. పోలింగ్ పెరగడం రాష్ట్రంలో ప్రభుత్వ మార్పునకు సంకేతమని టిడిపి కూటమి చెబుతుండగా, పథకాల లబ్ధిదారులు ఓటెత్తారని వైసిపి విశ్లేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ తమకు అనుకూలమంటే, పట్టణాల్లో తమకే అనుకూలం అని ఊహాగానాలు చేస్తున్నారు నాయ కులు. ఓటింగ్ ముగిసి, క్షేత్ర స్థాయి నుంచి పక్కా వివరాలు అందితేనే పోలింగ్ శాతంపై స్పష్టత వస్తుంది. రాత్రి పొద్దుపోయే వరకు పోలింగ్ జరుగుతున్నందున, మంగళవారం మధ్యాహ్నానికి స్పష్టత రావచ్చు.

ఈ ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాల్లో 2,387 మంది, లోక్‌సభ స్థానాల్లో 454 మంది పోటీ చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న చేపడతారు. పోలింగ్ ముగిసినప్పటికీ ఫలితాలు వెల్లడి కావడానికి, తమ భవితవ్యం తేలడానికి అభ్యర్థులు, పార్టీలు ఇంకా మూడు వారాలు వేచి చూడాలి. అప్పుడే ఓటరు తీర్పు బహిర్గతమవుతుంది. రాష్ట్రంలో వైసిపి, టిడిపి-జనసేన-బిజెపి కూటమి, కాంగ్రెస్, వామపక్షాలు, ఆప్, ఇండియా వేదిక అభ్యర్థులు పోటీలో ఉన్నారు. త్రిముఖ పోటీ ఉండటంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. కాగా ఈ కాలంలో ఇ.సి. అవలంబించిన ధోరణి సందేహాస్పదంగా ఉంది. విమర్శలూ ఎదుర్కొంది. పోలింగ్‌కు కొద్ది గంటల ముందు ఐఎఎస్, ఐపిఎస్‌లు, డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐ వంటి అధికారులపై చర్యలు, పింఛన్ పంపిణీ, డిబిటి స్కీంలపై చేసిన నిర్ణయాలు ఇ.సి. తొట్రుపాటును ఎత్తిచూపుతున్నాయి. పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ తీవ్ర లోపాలు కనిపించాయి. పోలింగ్ రోజున అనంతపురం, మాచర్ల, తెనాలి సంఘటనలపై సీరియస్‌గా తీసుకున్నట్లు ఇ.సి. వెల్లడించింది. ఎ.పి. వ్యాప్తంగా పోలింగ్ సందర్భంగా 120 హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయనీ తెలిపింది. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్ల వంటి కనీస సదుపాయాలు కల్పించడంలో ఇ.సి. విఫలమైంది. ఇ.సి. ఎంతగా ప్రచారం చేసినా దాదాపు కోటి మంది ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఏది ఏమైనా పోలింగ్ ముగిసింది. ఓటరు తీర్పు ఇవిఎంలలో నిక్షిప్తమైంది. ఫలితాల వెల్లడి వరకు సంయమనం పాటించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ముఖ్య బాధ్యత.

మంచి మాట

విజయం మనల్ని ఊరికే వరించదు. దాని వెనుక ఎంతో కృషి, పట్టుదల, త్యాగం దాగుంటాయి.

- పీలే, అమెరికన్ నటుడు.

ప్రజాప్రత్యేకం

ఉదారవాదపు సంక్షోభం

ప్రభాత్ పట్నాయక్

ప్రతీ రాజకీయ కార్యాచరణ ప్రక్రియా ఏదో ఒక ఒక రాజకీయ తాత్విక సిద్ధాంతం చూపే వెలుగులో కొనసాగుతూ వుంటుంది. ప్రత్యేకించి ప్రస్తుత ఆధునిక కాలంలో ప్రతీ రాజకీయ తాత్విక సిద్ధాంతమూ ప్రపంచంలో వ్యక్తం ఔతున్న ఆర్థిక ధోరణులను విశ్లేషిస్తుంది. ఆ విశ్లేషణ ఆధారంగా ఆ తాత్విక సిద్ధాంతం కొన్ని లక్ష్యాలను నిర్దేశిస్తుంది. ఆ లక్ష్యాలను సాధించడానికి పోరాడవలసి వుంటుంది. ఆ పోరాటాన్ని సంబంధిత రాజకీయ కార్యాచరణ ప్రక్రియ ద్వారా నిర్వహిస్తారు. అలా నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కష్టతరం కావచ్చు. కొన్ని పరిస్థితుల్లో చాలా కష్టం కూడా కావచ్చు. ఆ కష్టాలు ఆ రాజకీయ కార్యాచరణ ప్రక్రియకు ఆటంకంగా ఉంటాయి. కాని ఆ ఆటంకాలను బట్టి ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతం సంక్షోభంలో పడింది అన్న నిర్ధారణకు రాలేము. ఒకానొక లక్ష్యాన్ని సాధించడంలో ఉండే కష్టాలను బట్టి ఆ సిద్ధాంతం సంక్షోభంలో ఉంది అని చెప్పలేం. ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతంలోనే పరిష్కరించలేని అంతర్గత వైరుధ్యం తలెత్తినప్పుడు, ఆ వైరుధ్యాన్ని పరిష్కరించడం కోసం ఆ సిద్ధాంతం ప్రతిపాదించే మార్గం అదే సిద్ధాంతంలోని మరో అంశానికి భిన్నంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతం సంక్షోభంలో ఉందని అంటాం.

మార్క్సిజం ముందుకు తెచ్చిన రాజకీయ తాత్విక సిద్ధాంతం నిర్దేశించిన సోషలిజం లక్ష్యాన్ని సాధించడం ప్రస్తుత పరిస్థితులలో మరింత కష్టతరంగా మారింది. వామపక్ష శక్తుల బలహీన పడ్డాయి. కాని ఈ ఆటంకాలను బట్టి మార్క్సిజం ఒక సిద్ధాంతంగా సంక్షోభంలో చిక్కుకుంది అని నిర్ధారించడానికి లేదు. కాని ఉదారవాదం అనే రాజకీయ సిద్ధాంతం మాత్రం ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఉదారవాదం మానవ స్వేచ్ఛ అనే లక్ష్యాన్ని నిర్దేశించి దానిని సాధించడానికి మార్గాన్ని ప్రతిపాదించింది. కాని ఆ మానవ స్వేచ్ఛను ఉదారవాదం తనకు ప్రాణప్రదం అయిన ప్రస్తుత వ్యవస్థ కొనసాగుతుండగా సాధించడం అసాధ్యంగా పరిణమి ంచింది. ఈ ఆర్థిక వ్యవస్థ పరిణామం చెందే క్రమంలోనే తలెత్తిన ఈ వైరుధ్యానికి ఉదారవాదం దగ్గర సమాధానం ఏదీ లేదు. ఇదే ఉదారవాద సిద్ధాంతం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సిద్ధాంత సంక్షోభపు సారం.

రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆ కాలంలో బోల్షివిక్ విప్లవం విజయవంతం అయింది. దీనికి ప్రతిస్పందనగా ఆధునిక ఉదారవాదం ఒక సిద్ధాంతం గా ముందుకొచ్చింది. ఆ కాలంలో తలెత్తిన సంక్షోభాలకు గాని, భవిష్యత్తులో తలెత్తబోయే సంక్షోభాలకు గాని, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిని దాటకుండానే ఏవిధంగా పరిష్కరించవచ్చునో మార్గం చూపిన సిద్ధాంతంగా ఈ ఆధునిక ఉదారవాదం ముందుకొచ్చింది. పాశ్చాత్య దేశాలలో ఉనికిలో ఉన్న ఉదార ప్రజాస్వామ్యం, పెట్టుబడిదారీ విధానం-ఈ రెండింటికీ తోడు రాజ్యం జోక్యం చేసుకుంటే అప్పుడు అది మానవ స్వేచ్ఛను సాధించగల అత్యుత్తమ చట్రం ఔతుంది అని అది విశ్వసించింది. పాశ్చాత్య దేశాలలో అమలౌతున్న ఉదార ప్రజాస్వామ్యంలోని వ్యవస్థలలో రాజ్యం అనేది ఒక 'వర్గ' రాజ్యంగా ఉండదని, అది ఒక సామాజిక హేతుబద్ధతను వ్యక్తం చేసే రూపంగా ఉంటుందని, మరే ఇతర సామాజిక వ్యవస్థలలో కన్నా ఇందులోనే ఆ హేతుబద్ధత బాగా వ్యక్తం ఔతుందని ఉదారవాదం భావించింది. అందుచేత అటువంటి ఉదారవాద ప్రజాస్వామ్య రాజ్య వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోగులుగుతుందని, ఆ విధమైన జోక్యం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థలో అప్రయత్నంగా దొర్లే లోపాలను అది సరి చేయగలుగుతుందని భావించింది. అంతేకాక, అటువంటి లోపాలు ఏవీ ఒకవేళ తలెత్తకపోయినా, సామాజిక హేతుబద్ధత కోరుకునే విధంగా అందుకు కట్టుబడి వ్యవహరించేలా పెట్టుబడిదారీ వ్యవస్థ ను కట్టడి చేయగలుగుతుందని భావించింది. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవాడు జాన్ మేనార్డ్ కీన్స్. ఈ ఆంగ్లేయ ఆర్థికవేత్త ఈ సిద్ధాంతానికి నయా ఉదారవాదం అని నామకరణం చేశాడు. అంతకు ముందు కాలంలో ఉదారవాదం అనే సిద్ధాంతం ఉనికిలో ఉంది. ఆ పాత ఉదారవాదానికి ఈ కొత్త ఉదారవాదం భిన్నంగా ఉంటుంది. పాత ఉదారవాద సిద్ధాంతాలన్నీ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం వీలైనంత పరిమితంగానే జోక్యం కల్పించుకోవాలని చెప్పాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ "దాదాపు పూర్తి స్థాయి"లో ఉపాధి కల్పన కల్పిస్తూ వుంటుందన్న పొరపాటు అభిప్రాయంతో ఆ పాత సిద్ధాంతాలు ఉండేవి.

ఉదారవాదపు ప్రస్తుత కొత్త రూపం ఎంతవరకూ సహేతుకమైనది అని గాని, ఈ వాదం పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రం లోపల చెల్లుతుందా లేదా అన్నది కాని నేనిప్పుడు చర్చించబోవడం లేదు (నిజానికి ఈ నయా ఉదారవాదం ఇప్పుడు ఎంత మాత్రమూ చెల్లదు. ఎందుకంటే ఈ నయా ఉదారవాదం సామ్రాజ్యవాదం అనే ఒక పెట్టుబడిదారీ దశను ఏ మాత్రమూ పరిగణనలోకి తీసుకోలేదు, దానిని గుర్తించలేదు, ఊహించనూ లేదు.). కాని ద్రవ్య పెట్టుబడితో సహా పెట్టుబడి యావత్తూ ప్రపంచీకరించబడ్డాక ఈ సిద్ధాంతం ఏ మాత్రమూ చెల్లదు. నయా ఉదారవాదం ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం జోక్యం చేసుకోవాలి. ఈ రాజ్యం ఎప్పుడూ జాతి రాజ్యంగానే ఉంటుంది. ఏ దేశానికి ఆ దేశం ఒక రాజ్య వ్యవస్థను కలిగి వుంటుంది. ఒకసారి ద్రవ్య పెట్టుబడి ప్రపంచీకరించబడిన తర్వాత ఈ పెట్టుబడి చెప్పినట్టు దానికి లోబడి ఆ యా జాతి రాజ్యాలు వ్యవహరించాలే తప్ప ఆ రాజ్యాల నియంత్రణకు ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి లోబడి నడుచుకోదు. ఒకవేళ ఏ రాజ్యం అయినా నియంత్రించడానికి పూనుకుంటే, ద్రవ్య పెట్టుబడి అక్కడి నుంచి పలాయనం చిత్తగిస్తుంది. అందుచేత రాజ్యం ఇంకెంత మాత్రమూ సామాజిక హేతుబద్ధతకు ప్రతిరూపంగా వ్యవహరించలేదు.

నయా ఉదారవాదం ప్రతిపాదించబడినప్పుడు ఆ యా దేశాల పరిధుల్లోనే అక్కడి పెట్టుబడి కార్యకలాపాలు ప్రధానంగా కొనసాగేవి. కీన్స్ తన సిద్ధాంతాన్ని గురించి చర్చిస్తున్న కాలంలో ఈ విషయాన్నే ప్రత్యేకించి చెప్పేవాడు. కాని పెట్టుబడి ప్రపంచవ్యాప్తంగా సంచరించడం పెరిగాక ఈ ప్రాతిపదిక ఇంకెంత మాత్రమూ పనికిరాకుండా పోయింది. ఇప్పుడు ఒకవేళ దేశంలో ప్రజలందరూ కోరుతున్నారు గనుక సామాజిక హేతుబద్ధత ప్రాతిపదికన మన దేశం వరకూ ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిని నియంత్రిద్దాం అని ప్రభుత్వం భావించినా, అందుకు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒప్పుకోదు.

ఒకసారి ద్రవ్య పెట్టుబడి ప్రపంచీకరించబడిన తర్వాత ఈ పెట్టుబడి చెప్పినట్టు దానికి లోబడి ఆ యా జాతి రాజ్యాలు వ్యవహరించాలే తప్ప ఆ రాజ్యాల నియంత్రణకు ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి లోబడి నడుచుకోదు. ఒకవేళ ఏ రాజ్యం అయినా నియంత్రించడానికి పూనుకుంటే, ద్రవ్య పెట్టుబడి అక్కడి నుంచి పలాయనం చిత్తగిస్తుంది. అందుచేత రాజ్యం ఇంకెంత మాత్రమూ సామాజిక హేతుబద్ధతకు ప్రతిరూపంగా వ్యవహరించలేదు.



అందుచేత ఉదారవాద సిద్ధాంతపు ప్రస్తుత సంక్షోభపు మూలాలు ప్రపంచీకరణ అనే ప్రక్రియలో ఉన్నాయి. ఐతే నయా ఉదారవాద సంక్షోభం ఫలితంగా భారీ స్థాయిలో నిరుద్యోగం తలెత్తినప్పుడే ఈ సిద్ధాంతమూ సంక్షోభంలో చిక్కుకుందన్న సంగతి స్పష్టంగా బైటపడింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆయువు పట్టు అంతా ఈ నిరుద్యోగ సమస్య దగ్గరే ఉంటుందని కీన్స్ కూడా భావించాడు. రాజ్యం జోక్యం చేసుకుని దానిని గనుక పరిష్కరించకపోతే బోల్షివిక్ విప్లవం తరహాలో మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థలో విప్లవాలు సంభవిస్తాయని హెచ్చరించాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు మించి జరిగే అధికోత్పత్తి ఫలితంగా ఏర్పడే సంక్షోభానికి పరిష్కారంగా డిమాండ్‌ను పెంచాలని కీన్స్ సూచించాడు. డిమాండ్‌ను పెంచేవిధంగా రాజ్యం జోక్యం ఉండాలని ప్రతిపాదించాడు. అందుకోసం రాజ్యం తన ఖర్చును పెంచాలని, ఆ ఖర్చుల కోసం అవసరమైన ఆదాయాన్ని, పన్నులను పెంచడం ద్వారా రాబట్టాలని చెప్పాడు. సంపన్నుల మీద అదనంగా పన్నులను వేయడం సాధ్యం కాకపోతే ప్రభుత్వం లోటు బడ్జెట్ ద్వారా ఖర్చు పెంచాలని చెప్పాడు. శ్రామిక ప్రజల మీద అదనంగా పన్నులను విధిస్తే వారు మామూలుగా సరుకులను కొనుగోలు చేయడానికి వినియోగించే సొమ్ము నుంచే ఆ పన్నులు చెల్లించవలసి వస్తుంది. అప్పుడు మార్కెట్‌లో డిమాండ్ తగ్గుతుంది. అందుచేత శ్రామిక ప్రజల మీద అదనపు పన్నులను విధించడం వలన డిమాండ్ పెరగదు. సంక్షోభమూ నివారించబడదు.

ఐతే రాజ్యం డిమాండ్‌ను పెంచడం కోసం చేయవలసిన అదనపు ఖర్చుకు సరిపడా ఆర్థిక వనరులను సమీకరించడానికి కీన్స్ ప్రతిపాదించిన రెండు మార్గాలూ ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి అంగీకారం కావు. అది సంపన్నుల మీద అదనపు పన్నులను విధించడానికీ ఒప్పుకోదు, బడ్జెట్‌లో ద్రవ్య లోటు పెంచడానికీ ఒప్పుకోదు. అంటే సంక్షోభ నివారణకు రాజ్యం ఏ విధంగానూ జోక్యం చేసుకోరాదన్నదే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భావిస్తుంది. అందుచేత కీన్స్ ప్రతిపాదించిన నయా ఉదారవాదం పెట్టుబడి ప్రపంచీకరణ జరిగిన ప్రస్తుత కాలంలో పనికిరాకుండా పోయింది. నయా ఉదారవాద విధానాలు కొనసాగడానికి ముందు దారి లేకుండా మూసుకు పోయింది. ఇది నయా ఉదారవాద రాజకీయ, తాత్విక సిద్ధాంతానికి పట్టిన సంక్షోభం.

ఈ ఆర్థిక సంక్షోభం ఏవిధంగా పరిణమిస్తోందో యూరప్‌ను పరిశీలిస్తే బాగా బోధపడుతుంది. 1970 దశకం మధ్య కాలం వరకూ (అంటే సుమారు 1975 వరకూ) యూరోపియన్ యూనియన్ దేశాలలో నిరుద్యోగం 3 శాతంగా చాలా కాలంపాటు కొనసాగింది. 1970 దశకం చివరి నుండీ, 1980 దశకం అంతా ఈ నిరుద్యోగం క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ కాలంలోనే అక్కడ ప్రపంచీకరణ క్రమం అమలు మొదలైంది. అలా పెరిగి 7 శాతానికి నిరుద్యోగం చేరింది. (ప్రస్తుతం ఇది 15 శాతంగా ఉంది) అక్కడి ప్రభుత్వాలు జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించినా, నిరుద్యోగం తగ్గలేదు.

ప్రపంచీకరణ అమలులో ఉన్నాక, ఏ ఒక్క ప్రభుత్వమో విడిగా తన దేశంలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి జోక్యం చేసుకునేందుకు పూనుకుంటే అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో తలపడవలసి వస్తుంది. అప్పుడు ఆ ద్రవ్య పెట్టుబడి సదరు దేశాన్ని విడిచిపెట్టి బైటకు పోతుంది. దానివలన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ చిక్కుల్లో పడుతుంది. ఇలా జరగకుండా ఉండడానికి అన్ని దేశాలూ ఒక దగ్గరకు వచ్చి ఒకే విధమైన విధానాన్ని అమలు చేస్తే అప్పుడు ద్రవ్య పెట్టుబడి బైటకు పోయే అవకాశాలకు చెక్ పెట్టవచ్చు. అన్ని దేశాలూ తమ ఆర్థిక వ్యవస్థల్లో జోక్యం పెంచుకుని నిరుద్యోగాన్ని తగ్గించేందుకు పూనుకోవచ్చు.

ఈ విధంగా చేయాలంటే కాస్త ముందో, వెనుకో, ఆ దేశాలు తమ వాణిజ్యం మీద కూడా నియంత్రణ చర్యలు చేపట్టాలి. కొన్ని ఆంక్షలు విధించాలి. ఈ విధంగా చేయడం అంటే అది పెట్టుబడి తన ఇష్టం వచ్చినట్టు సంచరించగల పరిస్థితి లేకుండా చేయడమే ఔతుంది. దీనిని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి మొత్తంగా వ్యతిరేకిస్తుంది. ఐనా లెక్క చేయకుండా ప్రభుత్వాలు ముందుకు సాగాలంటే, ఆ ప్రభుత్వాలు అంతర్జాతీయ గుత్త పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా తక్కిన వర్గాలను కూడగట్టి ప్రత్యామ్నాయాన్ని రూపొందించాల్సి వుంటుంది.

ఆ విధంగా ప్రపంచ దేశాల నడుమ ఒక నిజమైన సమన్వయం ఏర్పడి ఆ యా ప్రభుత్వాలు తమ తమ ఆర్థిక వ్యవస్థల్లో బలంగా జోక్యం కల్పించుకోవాలంటే ఒకవిధమైన అంతర్జాతీయత అవసరం. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక స్వతఃసిద్ధమైన లక్షణం ఉంది. ముందుగా అభివృద్ధి చెందిన దేశాలు తమకన్నా వెనుకబడిన దేశాల మీద ఆధిపత్యాన్ని చెలాయిస్తాయి. ఈ మాదిరి ఆధిపత్యం కొనసాగుతున్నంత కాలమూ పెట్టుబడిదారీ విధానంలో అంతర్జాతీయ సమన్వయం, సహకారం నిజమైన అర్ధంలో సాధ్యం కాదు. మహా అయితే, సంపన్న పెట్టుబడిదారీ దేశాల వరకూ తమలో తాము ఒకమేరకు సహకరించుకుంటూ, రెండోపక్క వెనుకబడిన దేశాల ఆర్థిక వ్యవస్థలలో తాము నిర్దేశించిన ద్రవ్య నియంత్రణ చర్యలు కొనసాగేట్టు చేయగలుగుతాయి. అంటే సామ్రాజ్యవాదం మూడో ప్రపంచ దేశాల మీద తన పట్టును మరింత బిగిస్తుంది. మరి ఆవిధంగా కొన్ని దేశాల మీద సామ్రాజ్యవాదపు పట్టు బిగించడం అంటే ఉదారవాదం ప్రబోధించే మానవ స్వేచ్ఛకు విఘాతం కాదా? అంటే ఉదారవాదం ప్రబోధించే మానవ స్వేచ్ఛకు, పెట్టుబడిదారీ విధానం కొనసాగడానికి నడుమ పొంతన లేకుండా పోవడమే కదా?

ఇలా ఎటూ తేల్చుకోలేకుండా ఉన్న పరిస్థితి ఉదారవాద సిద్ధాంత సంక్షోభపు సారాంశం. నిరుద్యోగం విపరీతంగా పెరుగుతూ వున్నప్పుడు, దాని ఫలితంగా శ్రామికుల వేతనాలు కూడా తగ్గిపోతూ వున్నప్పుడు, ఇదంతా కలిసి శ్రమజీవుల జీవితాలను అంతకంతకూ దుర్భరం చేస్తున్నప్పుడు మానవ స్వేచ్ఛ వర్ధిల్లుతోందని ఉదారవాదం చెప్పుకోలేదు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే నయా ఉదారవాద చట్రం పరిధి నుండి బైటపడి ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను రూపొందించాలి. అంటే ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి సమాజాన్ని ఒక కొత్త దశ వైపు నడిపించే ప్రత్యామ్నాయ శక్తుల కలయిక జరగాలి (అలా కాకుండా మళ్ళీ నయా ఉదారవాద దశకు ముందు ఉన్న దశవైపు వెనక్కి పోవాలనే వాదన కూడా ఉంది. కాని అలా వెనక్కి పోవడం అంటే మళ్ళీ స్వేచ్ఛాయుత పోటీ నెలకొన్న పెట్టుబడిదారీ దశకు పోవాలని అర్థం. మరి ఆ పోటీ లోంచే కదా గుత్త పెట్టుబడిదారీ దశ వచ్చింది? అక్కడి నుండే కదా ప్రస్తుత సమస్యలన్నీ వచ్చాయి? అందుచేత అది పరిష్కారం కాజాలదు. పోనీ, వెనుకబడ్డ దేశాలను మినహాయించి సంపన్న దేశాల వరకూ సహకరించుకుంటూ నిరుద్యోగాన్ని అదుపు చేయాలనుకుంటే, అది ఉదారవాద ఆదర్శాలకే భిన్నం కదా?

గతంలో మహా మాంద్యం నెలకొన్నప్పుడు సాంప్రదాయ ఉదారవాదం దిక్కు తోచని స్థితిలో నిస్సహాయంగా ఉండిపోయింది. మళ్ళీ ప్రస్తుతం నెలకొన్న మహా మాంద్యంలో నయా ఉదారవాదం అదే మాదిరిగా నిస్సహాయంగా ఉంది. మరి వేరే ఇతర ఉదారవాదమూ పరిష్కారం చూపడానికి ముందడుగు వేయడం లేదు. అది సాధ్యం కూడా కాదు. ఈ పెట్టుబడిదారీ చట్రాన్ని యథాతథంగా కొనసాగిస్తూ ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం చూపగలిగే మందు ఎక్కడా లేదు.

(స్వేచ్ఛానుసరణ)

సెటైర్

'ధర్మ' వ్యాధి

సుబ్రమణ్యం



మాయాబజార్ సినిమాలో శశిరేఖకు లక్ష్మణకుమారుడితో పెళ్ళి నిశ్చయించి ముహూర్తం పెట్టుకోడానికి కౌరవులు ద్వారకకు వస్తారు. అక్కడ కౌరవుల పురోహితుడు ఒక ముహూర్తం సూచిస్తాడు. అప్పుడు యాదవుల పురోహితుడు "అబ్బే, అది రాక్షస లగ్నం" అని అభ్యంతర పెడతాడు. దానికి కౌరవ పురోహితుడు " చూశారూ! శాస్త్రం ఏదైనా కర్కశంగానే చెపుతుంది. మనమే దాని అర్థాన్ని సౌమ్యంగా తీసుకోవాలి" అని అంటాడు. ఈ సినిమా సంభాషణ ఇప్పుడెందుకు? అని మీకు సందేహం కలగొచ్చు. దానికి మా అవధానే కారణం. ఆ రోజు మా ఇంటికొచ్చి "చూశావా సుబ్రమణ్యం, సనాతన ధర్మం ఎలా నాశనం అయిపోతోందో! దానిని కాపాడడానికి మోడీజీ ఎంత తాపత్రయ పడుతున్నారు!" అని వాపోయాడు.

అప్పుడు నేను "మనుధర్మశాస్త్రం సూటిగా, కర్కశంగానే చెప్పింది. స్త్రీలకు స్వాతంత్ర్యం కలిగివుండే అర్హత లేదని. అంతకన్నా కర్కశంగా ధర్మాన్ని అతిక్రమించిన శూద్రులకు నాలుకలు తెగ్గొయ్యడం, మరణ శిక్ష విధించడం, చెవుల్లో సీసం కరిగించి పోయడం వంటి శిక్షలను విధించాలని చెప్పింది. ఇదే కదా సనాతన ధర్మం అసలు సారాంశం?" అని నేను అవధానితో అన్నాను.

దానికి అవధాని " ఓరి తెలివితక్కువవాడా!" అన్నట్టు ఒక నవ్వు నవ్వి సనాతన ధర్మం గురించి అర్థం కావాలంటే మహాభారతం అరణ్య పర్వంలో మార్కండేయ మహాముని ధర్మరాజుకి చెప్పిన ధర్మవ్యాధుడి కథ గురించి నువ్వు తెలుసుకోవాలి" అన్నాడు. అదేదో శలవియ్యమని అడిగాను. అప్పుడు అవధాని ఆ కథను ఈ విధంగా చెప్పాడు.

కౌశికుడు అనే బ్రాహ్మణుడు మహా పండితుడు. ఒకరోజు ప్రయాణం మార్గ మధ్యంలో చెట్టుకింద విశ్రాంతి తీసుకుంటూ వుంటే అతడి తలపైన చెట్టు మీది కొంగ రెట్ట వేసింది. దానికి మండిపడి కౌశికుడు ఆ కొంగకేసి కొరకొరా చూసేడు. ఆ చూపుల తీక్షణతకి కొంగ మలమలా మాడి టప్పున కిందపడి చచ్చింది. ఆ తర్వాత కౌశికుడు ఒక ఇంటి ముందు నిలబడి "భవతీ భిక్షాం దేహి" అని అడిగాడు (ఇప్పటి రోజుల్లో కొందరు స్టైల్‌గా మన ముందుకొచ్చి కెన్ యూ స్పేర్ మీ టెన్ రుపీస్?" అని అడుక్కుంటారు. ఇప్పుడు ఇంగ్లీషులో అడుక్కోడం ఫ్యాషన్. అది అంతర్జాతీయ పాలకుల భాష. మరి ఆ రోజుల్లో పాలకుల భాష సంస్కృతం. అందుకనే ఆ భాషలో అడుక్కున్నాడు కౌశికుడు). దానికి ఆ ఇంటి ఇల్లాలు "ఇదిగో! వచ్చేస్తున్నాను స్వామీ" అని చెప్పింది కాని అరగంట దాకా రాలేదు. దాంతో అసలే ఆకలి మీదున్నాడేమో కౌశికుడికి అరికాలి నుండి మంటెక్కిపోయింది. ఆ తర్వాత ఆ ఇల్లాలు తాపీగా వచ్చి భిక్ష స్వీకరించమంది. కౌశికుడు ఆమెను కొరకొరా చూసేడు. అప్పుడు ఆ ఇల్లాలు 'తమరలా కొరకొరా చూసినంత మాత్రాన కిందపడి చచ్చిపోడానికి నేనేమీ కొంగను కాను" అంది. తను గొప్ప పతివ్రతనని, భర్తకు సేవ చేయడమే పతివ్రత కర్తవ్యం అని, తక్కినవన్నీ ఆ తర్వాతేనని కూడా శలవిచ్చింది. "నేను అసలైన పతివ్రతను కాబట్టే నాకు మీ కొంగ-రెట్ట వ్యవహారం దివ్యదృష్టి ద్వారా తెలిసిపోయింది" అని కూడా చెప్పింది. అప్పుడు కౌశికుడు ఆమెను క్షమించమని కోరాడు. ఆమె క్షమించింది. పైగా ఓ సలహా చెప్పింది. "మీకు కోపం మీద పట్టు ఉన్నట్టు ధర్మం మీద లేదనిపిస్తోంది. అందుచేత ఇక్కడి నుంచి ఇలాగే మిథిలా నగరానికి వెళ్ళి అక్కడ ధర్మవ్యాధుడు అనే మహానుభావుడిని కలవండి. ధర్మం గురించి అతగాడు బాగా చెప్తాడు" అని చెప్పింది.

అప్పుడు కౌశికుడు మిథిల వెళ్ళాడు. ధర్మవ్యాధుడి గురించి వాకబు చేస్తూ అతడి దుకాణానికి చేరాడు. అది మాంసం దుకాణం. అక్కడ ఆ ధర్మవ్యాధుడు మాంసం అమ్ముతున్నాడు. "ఈ కసాయివాడి దగ్గర నేను ధర్మం నేర్చుకోవడమేమిటి?" అని కౌశికుడికి అనుమానమైతే వచ్చింది. కాని ఆ మహా ఇల్లాలు చెప్పిందికదా, ఇదేదో తేల్చుకుందాం అనుకున్నాడు. ఈ లోపే ఆ ధర్మవ్యాధుడు దగ్గరకొచ్చి "స్వామీ! రండి. మిమ్మల్ని ఆ పతివ్రత పంపింది కదా" అనేసరికి కౌశికుడు ఆశ్చర్యపోయాడు. అప్పుడు ధర్మవ్యాధుడు ధర్మం గురించి వివరించాడు. ఆ వివరణ సారాంశం ఇలా ఉంది: "ధర్మం అంటే ఏ కులంలో పుట్టినవారు ఆ కుల వృత్తి చేయడమే. దానిని అతిక్రమిస్తే అది అధర్మం. పూర్వజన్మలో చేసుకున్న పాప, పుణ్యాలను బట్టి ఈ జన్మలో ఏ కులంలో పుడతామో ఆధారపడి వుంటుంది. అందుచేత అంటరాని కులంలో నేను పుట్టడం నేను గత జన్మలో చేసుకున్న పాపఫలితమే. దానికి ఇప్పుడు విచారించకుండా ధర్మాన్ని అనుసరిస్తూ నడుచుకుంటే వచ్చే జన్మకి ఈ సమస్య ఉండదు. ఎన్ని కష్ట నష్టాలొచ్చినా, తడబడకుండా, ఈ ధర్మాన్ని అనుసరించాలి. అలా చేస్తున్నాను కాబట్టే నాకు కూడా దివ్యదృష్టి వచ్చింది." ధర్మం అంటే కుల కట్టుబాట్లను, వివక్షతను కట్టుదిట్టంగా పాటించడమేనని, దానిని కడగొట్టు జాతులవాళ్ళు ధర్మవ్యాధుడి మాదిరిగానే అర్థం చేసుకుంటే ఇక అస్సలు తిరుగుబాటే చేయరని, అప్పుడు ఇక బ్రాహ్మణాధిపత్యానికి ఎటువంటి ఢోకా ఉండదని తెలుసుకుని కౌశికుడు మనశ్శాంతితో ఇంటికి తిరిగిపోయాడు. చాలా ఉద్ధృతంగా పురాణ కాలక్షేపాలు చేయడం మొదలుబెట్టాడు.

అవధాని ఈ కథను ముగించగానే నాకు మాయాబజార్ సంభాషణ పైన చెప్పినది గుర్తుకొచ్చింది. మనుధర్మశాస్త్రం లో కర్కశంగా చెప్పినదాని సారాంశాన్ని ధర్మవ్యాధుడి కథలో సౌమ్యంగా వివరించారని అర్థం అయింది. ఈ పురాణాలనెందుకు నిత్యం చదివి వినిపిస్తూంటారో అది కూడా బోధపడింది. అన్నింటికీ మించి సనాతన ధర్మం అంటే స్త్రీలకు, శ్రామిక తరగతులకు చెందిన శూద్ర, అతిశూద్ర కులాలకు ఎట్టి స్వేచ్ఛ, హక్కులు లేవని చెప్పిందని, ఆ ధర్మాన్ని అతిక్రమిస్తే మహాపాపం అని, కఠినమైన శిక్షలు ఎదుర్కోవలసి వస్తుందని అర్థం అయింది. అంతే గాక,

(అ) కౌశికుడు లాంటి బ్రాహ్మణులు కొరకొరా చూస్తే పక్షులు, మరి కొంతమంది అల్పజీవులు మలమలా మాడి చచ్చిపోయే ప్రమాదం ఉంది.

(ఆ) ఐతే నిజమైన పతివ్రతలకు ఈ ప్రమాదం ఉండదు.

(ఇ) కౌశికుడి వంటి బ్రాహ్మణులకు కేవలం కోపం మాత్రం ఉంటే చాలదు. కుల ధర్మాన్ని కాపాడడం ఎలా అన్నది కూడా తెలియాలి. పురాణ కాలక్షేపాలతో శ్రామిక కులాల ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడం కూడా తెలియాలి.

(ఈ) దుర్మార్గమైన ఈ ధర్మాన్ని మనువు వంటి వారి ద్వారా చెప్పిస్తే శూద్రులు స్వీకరించకపోవచ్చు. కనుక సౌమ్యంగా ధర్మవ్యాధుడు అనే కడగొట్టు జాతి పాత్ర ద్వారా మహా భారతంలో చెప్పించారు.

ఇదే అవధానితో చెప్పాను. అతగాడు కౌశికుడి మాదిరిగానే నన్ను కొరకొరా చూశాడు. కాని నాకేం కాలేదు. దాంతో అతగాడు రుసరుసా వెళ్ళిపోయాక తాపీగా నా భార్య వచ్చి "ఈ పుక్కిటి పురాణాలన్నీ ఇప్పుడెందుకు అవధాని గారు చెప్పినట్టు?" అని అడిగింది.

"అవధానికి కూడా మోడీ అండ్ కో కి వచ్చినట్టే "ధర్మ వ్యాధి" వచ్చింది. అందుకే ఇతగాడు ధర్మవ్యాధుడి కథ చెప్పాడు. అందుకే మోడీ ఆ సనాతన ధర్మం గురించి తెగ రచ్చ చేస్తున్నాడు." అన్నాను.

జనవాక్యం

ఊబకాయం?

ప్రపంచంలో అధిక బరువు, ఊబకాయంతో పిల్లలతో సహా చాలా మంది పెద్దవారు కూడా బాధ పడుతున్నారు. శరీరంలో అధిక స్థాయిలో కొవ్వు పదార్థం నిల్వ ఉండే పరిస్థితి అధిక బరువుకు కారణం అవుతుంది. ఆరోగ్యకరమైన బరువు కోసం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆహారాన్ని మితంగా తినాలని దీనర్థం. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, కొవ్వు రహిత లేదా తక్కువ కొవ్వు పాలు, పాల ఉత్పత్తులు ఆహార పదార్థాలు తీసుకోవాలి. శుద్ధి చేసిన ధాన్యాలు, స్వీట్లు, బంగాళదుంపలు, రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం, చక్కెర పానీయాలు వాడకూడదు. జంక్ ఫుడ్లకు దూరంగా ఉండాలి. శుద్ధి చేసిన తెల్ల చక్కెర, మైదా, అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్, సంతృప్త కొవ్వుతో తయారు చేయబడిన అత్యంత ప్రాసెస్ చేయబడిన ఆహారాన్ని తినకూడదు. చిన్న ప్లేట్లలో ఆహారాన్ని తినడం వలన బరువు తగ్గవచ్చు. గర్భధారణ సమయంలో పెరిగిన బరువును తగ్గించుకోడానికి పుట్టిన పిల్లలకు 24 నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలి. ప్రతి రోజూ తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒకే దగ్గర కూర్చొని టి.వి, సెల్‌ఫోన్ చూడడం తగ్గించాలి. సరైన వేళకు ఆహారం తీసుకొని, తగినంత నిద్ర పోయి ఒత్తిడి తగ్గించుకోవాలి. బాల్య స్థూలకాయం మీద దృష్టిపెట్టాలి. కారణం బాల్య స్థూలకాయం యుక్తవయస్సు వరకు కొనసాగే అవకాశం ఉంది. దీని వల్ల వ్యక్తికి మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. రోజూ తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆహారపు అలవాట్లను మెరుగు పరచడం, శారీరక శ్రమను పెంచడం లాంటివి ఊబకాయం రాకుండా చేస్తాయి. ఊబకాయం, అధిక బరువులకు చికిత్స చేయడం కష్టం. కాబట్టి నివారణ చాలా ముఖ్యం.

- జనక మోహన రావు దుంగ, శ్రీకాకుళం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

శ్రీనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా తదితరులు

కాన్పూర్‌లో వికలాంగ మహిళను ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న దృశ్యం

పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో వృద్ధ మహిళకు సాయం చేస్తున్న జవాన్లు

ఇండియా - నేపాల్ సరిహద్దులోని బహ్‌రైచ్‌లో సాంప్రదాయ దుస్తుల్లో ఓటు వేసేందుకు వచ్చిన తరూ గిరిజన మహిళలు

మధ్యప్రదేశ్‌లోని జబువా జిల్లాలో క్యూలో ఉన్న మహిళలు

నాల్గవ విడతలో 67శాతానికి పైగా పోలింగ్!

- బెంగాల్‌లో చెదురుమదురుగా హింసాత్మక ఘటనలు
- బెంగాల్, ఒరిస్సాల్లో కొన్నిచోట్ల మొరాయించిన ఇవిఎంలు
- పశ్చిమ బెంగాల్‌లో అత్యధికం-జమ్మూ కాశ్మీర్‌లో అత్యల్పం

ఒరిస్సాలో క్యూలో ఉన్న మహిళలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన నాల్గవ విడత పోలింగ్‌లో 67.25 శాతం ఓటింగ్ నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 78.37 శాతం పోలింగ్ నమోదు కాగా, తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ (76.5), ఒడిశాలో (73.97) ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో అత్యల్పంగా 37.98 శాతం నమోదైంది. మధ్యప్రదేశ్‌లో 70.98, బీహార్‌లో 57.06, జార్ఖండ్‌లో 65.2, మహారాష్ట్రలో 59.64, తెలంగాణలో 64.74, ఉత్తర ప్రదేశ్‌లో 58.05 పోలింగ్ శాతం నమోదైనట్లు రాత్రి 11.45 గంటలకు విడుదల చేసిన బులెటిన్‌లో ఎన్నికల సంఘం పేర్కొంది. పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశాలు వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ స్థానాలకు, ఒరిస్సాలో 28 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

మొత్తమ్మీద పోలింగ్ ప్రశాంతంగానే సాగినా, పశ్చిమ బెంగాల్‌లో అక్కడక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. పశ్చిమబెంగాల్‌లో టిఎంసి, బిజెపి కార్యకర్తలు మధ్య దాడులు జరిగాయి. బోల్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జరిగిన బాంబు దాడిలో ఒక టిఎంసి కార్యకర్త మరణించాడు. పశ్చిమ బెంగాల్, ఒరిస్సాల్లో కొన్ని బూత్‌ల్లో ఇవిఎంలు పనిచేయలేదని వార్తలు కూడా అందాయి. పరుష పదజాలంతో కూడిన ప్రచార హోరు పెరుగుతుండడం, తక్కువ పోలింగ్ నమోదవుతుందనే ఆందోళనల మధ్య శ్రీనగర్‌లో ఓటింగ్ జరిగింది. కాశ్మీర్ ప్రాంతంలో ముస్లిం మెజారిటీకి చెందిన శ్రీనగర్ లోక్‌సభ సీటుకు, రెండు ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పాలక బిజెపి పోటీ చేయడం లేదు.

ఇప్పటివరకు జరిగిన మూడు దశల ఎన్నికల్లో వరుసగా 66.14శాతం, 66.71శాతం, 65.68శాతం నమోదయ్యాయి. నాల్గవ దశలో మొత్తంగా 1,717 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 17.70కోట్ల మంది అర్హులైన ఓటర్లు వుండగా, వారిలో 8.73కోట్ల మంది మహిళలే. తెలంగాణాలో 17, ఆంధ్రప్రదేశ్‌లోని 25, యుపిలో 13, బీహార్‌లో ఐదు, జార్ఖండ్‌లో 4, మధ్యప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 11, ఒరిస్సాలో 4, పశ్చిమ బెంగాల్‌లో 8, జమ్మూ కాశ్మీర్‌లో ఒక స్థానానికి ఓటింగ్ జరిగింది. ఇప్పటివరకు నాలుగు దశల్లో 379 సీట్లకు పోలింగ్ ముగిసింది. ఇక మే 20, మే 25, జూన్ 1 తేదీల్లో మరో మూడు దశల్లో పోలింగ్ జరగాల్సి వుంది. జూన్ 4 ఓట్ల లెక్కింపు జరగనుంది.

తెలంగాణాలో పోలింగ్ ప్రశాంతం

లోక్‌సభ నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా తెలంగాణాలోని 17 నియోజకవర్గాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలో పోలింగ్ ప్రశాంతగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి 11.45 గంటల సమయానికి 64.74 శాతం పోలింగ్ నమోదైంది. మంగళవారం మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతానికి సంబంధించి కచ్చితమైన సమాచారం తెలుస్తుందని ఎన్నికల సంఘం తెలిపింది. గతేడాది రాష్ట్ర వ్యాప్తంగా 66.4 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ సారి కూడా అదే స్థాయిలో పోలింగ్ నమోదయ్యే అవకాశముందని భావిస్తున్నారు. సోమవారం ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ 11 గంటల నుంచి ఊపందుకుంది. మొదటి రెండు గంటల్లో 9.8 శాతం పోలింగ్ నమోదు కాగా, ఆ తర్వాత వేగం పుంజుకుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 40.38 శాతం పోలింగ్ నమోదైంది. ఎండ తీవ్రత ఉన్నా మధ్యాహ్నం నుంచి వాతావరణం చల్లబడటంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటేసేందుకు జనం బారులు తీరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు పోటెత్తగా ఎప్పటిలాగే హైదరాబాద్ వాసులు బద్ధకించారు. మారుమూల సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మధ్యాహ్నం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగతా 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. పోలింగ్ ముగిసే సమయానికి 1500కు పైగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు వరుసలో నిలబడి ఉన్నందున వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నట్టు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత పోలింగ్ ఆఫీసర్ల (పీవో) తనిఖీ అనంతరం ఈవీఎంలను భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూంలకు తరలించారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాటికి మూడంచెల భద్రత కల్పిస్తారు. ఈ ఎన్నికల్లో చెదురుమదురు సంఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. కొంతమంది నేతలు పోలింగ్ కేంద్రాల్లో దురుసుగా ప్రవర్తించడం, ఓటింగ్ సరళిపై కామెంట్లు చేయడం మినహా ఎలాంటి గొడవలూ జరగలేదు. రీ పోలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. ప్రిసైడింగ్ అధికారులు, పరిశీలకులు ఇచ్చే నివేదికల ఆధారంగా మంగళవారం రీపోలింగ్‌పై ఈసీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

పాక్‌ను చూసి భయపడుతున్నారు : మోడీ

ముజఫర్‌పూర్: ఇండియా వేదిక నేతలు పాకిస్థాన్ అణు సామర్థ్యాన్ని చూసి భయపడుతున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. బీహార్‌లోని హాజీపూర్, ముజఫర్‌పూర్, సరణ్‌లో వరుసగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. "ఇడి వంటి దర్యాప్తు సంస్థలకు వ్యతిరేకంగా వారు ఎందుకు గొంతు చించుకుంటున్నారో నేను చెప్తాను. కాంగ్రెస్ హయాంలో ఇడి ఓ స్కూల్ బ్యాగులో దాచిన రూ.35లక్షలను మాత్రమే స్వాధీనం చేసుకోగలిగింది. అదే మేం అధికారంలో వచ్చిన తర్వాత దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు దాదాపు రూ.2,200 కోట్ల అవినీతి సొమ్మును బట్టబయలు చేసింది. ఆ నోట్ల గుట్టలను తరలించాలంటే కనీసం 70 చిన్న ట్రక్కులు కావాలి. రాజకీయ నాయకులపై జరిపిన సోదాల్లో బయటపడిన డబ్బంతా దేశంలోని పేద ప్రజలదే" అని అన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్, ఆర్‌జెడి చెబుతున్నాయని చెప్పారు. వారసత్వ పన్ను తీసుకురావాలని అంటున్నాయని, తాను బతికున్నంత వరకు అలా జరగనివ్వనని చెప్పారు.

సుశీల్ కుమార్ మోడీ మృతి

న్యూఢిల్లీ : బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు సుశీల్ కుమార్ మోడీ మృతి చెందారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నెల రోజుల నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. 2005 నుంచి 2020 మధ్య నితీష్‌కుమార్ ప్రభుత్వంలో రెండు దఫాలు ఆయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.

చనిపోయిన 12మందీ అమాయకులే

- బీజాపూర్ ఎన్‌కౌంటర్ బూటకం : స్థానిక ప్రజల కథనం
- హైకోర్టుకు వెళతామంటున్న హక్కుల కార్యకర్తలు

న్యూఢిల్లీ : చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని, భద్రతా బలగాలు ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపిన 12 మందీ మావోయిస్టులు కాదని, స్థానికులని గ్రామస్తులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టులు మరణించినట్లు భద్రతాబలగాలు ప్రకటించిన రెండు రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకివచ్చింది. ఆ పన్నెండు మంది మృత దేహాలను తమకు అప్పటించాలని స్థానికులు జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు.

పోలీసులు మాత్రం ఈ వాదనలను కొట్టిపారేస్తున్నారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో పోలీసులు వారిని చూడడంతోనే వారు స్థానికుల్లాగా బట్టలు వేసుకున్నారని చెబుతున్నారు.

గ్రామస్తుల వాదనలు

ఈ ప్రాంత వాసులనే భద్రతా బలగాలు చంపాయని, ఈ ఎన్‌కౌంటర్ బూటకమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఎన్‌కౌంటర్‌ను చూసిన పెడియా గ్రామవాసి గురునంద మాట్లాడుతూ, తునికాకు (బీడి ఆకులు) కోసుకోవడం కోసం కొంతమంది గ్రామస్తులు అడవికి వెళ్లారని చెప్పారు. అదే సమయంలో భద్రతా సిబ్బంది వారివైపు వచ్చారని, ఇదిచూసి భయంతో గ్రామస్తులు పారిపోవడం మొదలెట్టారని చెప్పారు. దాంతో వెంటనే భద్రతా సిబ్బంది వారిపై కాల్పులు జరిపారని గురునంద మీడియాకు చెప్పారు.

కోర్చులి గ్రామానికి చెందిన రాజు మాట్లాడుతూ, తమ బంధువుల మృతదేహాలను తీసుకెళ్లడానికి వచ్చామని చెప్పారు. ఈ దాడిలో మరణించిన లాలూ కుంజమ్ మావోయిస్టు కాదని, రైతు అని చెప్పారు. అతడు ఇంటివద్దే వున్నాడని, పోలీసులను చూసి పారిపోతుంటే కాల్చి చంపేశారని తెలిపారు.

పెడియా గ్రామానికి చెందిన మరో వ్యక్తి రాకేష్ అల్వమ్ మాట్లాడుతూ, తన తమ్ముడు మోటో అల్వమ్‌ను కూడా కాల్చేశారని, అతను కూడా బీడి ఆకులు కోసుకోవడానికే అడవికి వెళ్లాడని చెప్పారు. పెడియా, ఇటావర్ గ్రామాలను పోలీసులు చుట్టుముట్టారని తెలిపారు. తన తమ్ముడు అడవిలో పోలీసుల బుల్లెట్ తగిలి చనిపోయాడని, ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వారందరూ గ్రామస్తులే, మావోయిస్టులు కాదని చెప్పారు. రెండు గ్రామాల నుండి వారిని తీసుకువచ్చి మరీ చంపేశారని తెలిపారు. బీజాపూర్ పోలీసులు జారీ చేసి పత్రికా ప్రకటనలో పేర్కొన్న వారందరినీ తాను గుర్తించానని రాకేష్ అల్వమ్ చెప్పారు. మృతి చెందిన వారందరూ ఇటావర్, పెడియా గ్రామస్తులేనన్నారు.

పోలీసు స్టేట్‌మెంట్

నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు) ఆర్మీ కంపెనీ నెంబర్ టూ సభ్యులైన బుద్ధు ఒయామ్, కల్లూ పూనమ్‌లతో సహ 12మంది మావోయిస్టులు చనిపోయినట్లు శుక్రవారం భద్రతా బలగాలు ప్రకటించాయి. వీరిద్దరిని పట్టుకుంటే చెరో రూ.8లక్షలు చొప్పున బహుమతి ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినట్లు పేర్కొన్నాయి. ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇతరుల్లో లాఖే కుంజమ్ గంగలూర్ ఏరియా కమిటీ సభ్యుడని, భీమా కరమ్ ఆర్మీ ప్లాటూన్ నెం.12 సభ్యుడని అధికారులు తెలిపారు. వీరిపై కూడా చెరో రూ.5లక్షలు రివార్డు ప్రకటించినట్లు తెలిపాయి. బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్లాటూన్ కమాండర్ సన్నూ లకోమ్, జంతన సర్కార్ ఉపాధ్యక్షుడు అల్వమ్‌లపై కూడా రెండేసి లక్షల చొప్పున రివార్డు ఇప్పటికే ప్రకటించినట్లు చెప్పారు.

కోర్టుకు వెళ్లనున్న హక్కుల కార్యకర్తలు

ఈ సంఘటనపై తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ హక్కుల కార్యకర్తలు తెలిపారు. బస్తర్ ప్రాంతంలో పనిచేస్తున్న గిరిజన హక్కుల కార్యకర్త సోని సోరి మాట్లాడుతూ, బీడి ఆకులు కోసుకోవడానికి అడవిలోకి వెళ్లిన వారిపై కాల్పులు జరిపి చంపడమే కాకుండా కొంతమంది గ్రామస్తులను ఇళ్ల నుండి తీసుకెళ్లి మరీ అడవిలో చంపేశారని తెలిపారు. "పోలీసులు అమాయకులైన గ్రామస్తులను చంపేశారు, అందువల్లే హైకోర్టులో పిటిషన్ వేయాలనుకుంటున్నాం." అని ఆమె చెప్పారు. చనిపోయింది మావోయిస్టులేనని పోలీసులు కూడా ధృఢంగా చెబుతున్నారు.

దక్షిణ బస్తర్ ప్రాంత డిఐజి కామ్‌లోచన్ కాశ్యప్ మాట్లాడుతూ, "మావోయిస్టులు దుస్తులు మార్చుకుని గ్రామస్తులతో కలిసిపోయారు. మరణించిన వారందరూ మావోయిస్టులే, గ్రామస్తులు కాదు. తమ బంధువులైన మావోయిస్టుల మృతదేహాలను తీసుకెళ్లడానికి గ్రామస్తులు వచ్చారు. ప్రశ్నించడం కోసం మొత్తంగా 70మందిని గంగలూరు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చాం. వారిలో దాదాపు తొమ్మిది మంది కరడుగట్టిన మావోయిస్టులు. ఈ తొమ్మిది మంది కూడా మరణించిన మావోయిస్టులను తమ కార్యకర్తలుగా గుర్తించారు." అని చెప్పారు.

భారత్ మానవ హక్కుల రికార్డుకు ఎదురు దెబ్బ !

- ఎన్‌హెచ్‌ఆర్‌సికి గుర్తింపు వాయిదా

న్యూఢిల్లీ : భారతదేశ మానవ హక్కుల రికార్డుకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన, జెనీవా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ అలయన్స్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇనిస్టిట్యూషన్స్ (జిఎఎన్‌హెచ్‌ఆర్‌ఐ) ఈ ఏడాది జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి)కు గుర్తింపు ఇవ్వడాన్ని వాయిదా వేసింది. ఇలా గుర్తింపును వాయిదా వేయడం వరుసగా ఇది రెండో ఏడాది. ఈ నిర్ణయంతో మానవ హక్కుల మండలిలో అలాగే కొన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సంస్థల్లో భారత్ ఓటు వేసే హక్కు ప్రభావితమవుతుంది. మే 1వ తేదీన జరిగిన అక్రిడిటేషన్లపై సబ్ కమిటీ (ఎస్‌సిఎ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కమిటీ తాజా నివేదిక ఇంకా రావాల్సి వుంది. గుర్తింపును వాయిదా వేయాలంటూ సిఫార్సు చేయడానికి పలు కారణాలను గతంలో ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యుల నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, మానవ హక్కుల దర్యాప్తుల పర్యవేక్షకు పోలీసు అధికారులను నియమించారని, కమిటీలో మహిళలు, మైనారిటీల ప్రాతినిధ్యం కొరవడిందని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఈ నిర్ణయాన్ని తెలియజేసినట్లు సంబంధిత వర్గాలు ధ్రువీకరించాయి.

రఫాలో ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

- గడచిన 24గంటల్లో 57మంది మృతి
- రఫాను వీడిన మూడున్నర లక్షల మందికి పైగా ప్రజలు
- రఫాలో కుప్పకూలనున్న ఆరోగ్య వ్యవస్థ
- జాబాలియా శరణార్ధ శిబిరం నుండి వందలాదిమంది తరలింపు

రఫాను విడిచివెళ్తున్న ఓ కుటుంబం

గాజా : గాజాలోని ఉత్తర, దక్షిణ, సెంట్రల్ ప్రాంతాల్లో రాత్రిపగలు అనే తేడా లేకుండా ఇజ్రాయిల్ బలగాలు వైమానిక దాడులు కొనసాగిస్తున్నాయి. ఉత్తర గాజాలోని జాబాలియా శరణార్ధుల శిబిరం వున్న ప్రాంతంలోకి, రఫా నగరంలోకి ఇజ్రాయిల్ బలగాలు, ట్యాంకులు చొచ్చుకుపోయాయి. అక్కడ రాత్రంతా ఉధృతంగా వైమానిక దాడులు కొనసాగిన తర్వాత సోమవారం ఉదయం నుండీ మిలటరీ దాడులు మొదలయ్యాయి. గడచిన 24 గంటల్లో 57మంది మరణించగా, 82మంది గాయపడ్డారు. ఇప్పటివరకు దాదాపు 3,60,000మంది పాలస్తీనియన్లు రఫా నగరాన్ని వీడి వెళ్లిపోయారని ఐక్యరాజ్య సమితి వర్గాలు పేర్కొన్నాయి. రఫా నుండి ఖాన్ యూనిస్ నగరానికి ప్రజలు బారులు తీరి వెళ్లడం కనిపిస్తోంది. ఏప్రిల్ 3 నుండి మే 8 మధ్యలో ఉపగ్రహ ఛాయాచిత్రాలను పరిశీలించినట్లైతే పరిస్థితి ఎంత దారుణంగా వుందో అర్ధమవుతోంది. జాబాలియా శరణార్ధ శిబిరంలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని పాఠశాలలు నిర్వాసితులకు నెలవుగా మారాయి. శిబిరాలు వేసుకుని కూడా వేలాదిమంది ప్రజలు నివసించేవారు సోమవారం ఉదయం ఇజ్రాయిల్ సైనిక బలగాలు అక్కడ నుండి బలవంతంగా వందలాదిమంది నిర్వాసితులను ఖాళీ చేయించాయి. అక్కడ నుండి పశ్చిమ దిశగా వందల సంఖ్యలో కుటుంబాలు వెళ్లడం కనిపిస్తోందని ఇదంతా చిత్రీకరించిన అల్‌జజీరా మీడియా తెలిపింది. రఫా నగరంలోని కువైట్ ఆస్పత్రి నుండి వైద్య సిబ్బందిని వెళ్లిపోవాల్సిందిగా బలగాలు ఆదేశించాయి. దాంతో మరికొద్ది గంటల్లో గాజావ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలడం ఖాయమని గాజా ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు.

కాల్పుల విరమణే పరిష్కారం : ఐరాస

గత ఏడు మాసాలుగా జరుగుతున్న ఈ దాడుల్లో మృతుల సంఖ్య 35వేలు దాటిందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. తక్షణమే బేషరతుగా కాల్పుల విరమణ జరగడమొక్కటే ఈ సమస్యకు పరిష్కారమని ఐరాస చీఫ్ అంటానియో గుటెరస్ పేర్కొన్నారు. బందీలందరినీ విడుదల చేసి, మానవతా సాయాన్ని పెంచాలని కోరారు.

అంతర్జాతీయ వర్ణ వివక్ష సదస్సు ఖండన

ఇజ్రాయిల్ సెటిలర్ల వలసవాదాన్ని అంతర్జాతీయ వర్ణ వివక్ష సదస్సు తీవ్రంగా ఖండించింది. పాలస్తీనియన్ల కోసం జోహాన్నెస్‌బర్గ్‌లో శుక్రవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సదస్సుకు దక్షిణాఫ్రికా ఆతిథ్యమిచ్చింది. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని, అక్రమ సెటిలర్ల వలసవాదాన్ని, ఇతర అంశాలను ప్రముఖంగా ఆ సదస్సులో ప్రస్తావించారు. 25కి పైగా దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. "ఒక శతాబ్దపు వలస వాదం, 75ఏళ్ల పాటు సాగుతున్న ప్రజల వలసలు (నక్బా), 75ఏళ్ల ఇజ్రాయిల్ ఊచకోత, వలసవాదం, వర్ణవివక్షపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ" నేతలు ఒక ప్రకటన జారీ చేశారు. భూతల, జల, వాయు మార్గాల్లో ఇజ్రాయిల్ పాశవికంగా జరిపిన దాడులను ప్రపంచం యావత్తు చూస్తోందని, మొత్తంగా గాజాను నిర్మూలనా శిబిరంగా మార్చేవేసిందని ఆ ప్రకటన విమర్శించింది. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, మౌలిక సదుపాయాలు ఇలా గాజా ప్రజల జీవన పరిస్థితులన్నింటినీ ఇజ్రాయిల్ పూర్తిగా నాశనం చేసిందని పేర్కొంది.

వందేళ్ల అనుబంధం

- రాయబరేలిలో పోటీపై రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : రాయబరేలితో తన కుటుంబానికి వందేళ్ల అనుబంధం ఉందని, ఇక్కడి ప్రజల కోసం తమ కుటుంబం నిరంతరం పనిచేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాయ్‌బరేలీలో పోటీ చేస్తున్న ఆయన తొలిసారి సోమవారం నిర్వహించిన ఎన్నికల సభలో మాట్లాడారు. ఈ ప్రాంతం తన ఇద్దరు తల్లులు సోనియాగాంధీ, ఇందిరాగాంధీల కర్మభూమి అని, అందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు. దేశ చరిత్రలోనే తొలిసారి బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తే పేద రైతుల రుణాలను మాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మోడీ ఇద్దరు పారిశ్రామిక వేత్తల కోసమే పనిచేస్తున్నారని, సాధారణ ప్రజలు, ఇతరుల గురించి ఆలోచించరని విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పథకం కోసం 24 ఏళ్లకు కేటాయించిన నగదుకు సమానమైన రూ.16 లక్షల కోట్ల రుణాలను మోడీ ప్రభుత్వం కేవలం 22 నుంచి 25 మంది పారిశ్రామికవేత్తలకు మాఫీ చేసిందని విమర్శించారు.

ఘట్‌కోపర్‌లో పనిచేస్తున్న పెట్రోల్ పంపుపై కూలిపోయిన బిల్‌బోర్డ్

ముంబైలో పెను గాలుల బీభత్సం

- భారీ హోర్డింగ్ కూలి తొమ్మిది మంది మృతి
- 60 మందికి పైగా గాయాలు

ముంబై : ముంబై, ఆ పరిసర ప్రాంతాల్లో ఈదురుగాలులు, వర్షాలు సోమవారం పెను బీభత్సం సృష్టించాయి. ఘట్‌కోపర్ ప్రాంతంలోని చెద్దానగర్ జంక్షన్ వద్ద వంద అడుగుల ఎత్తయిన భారీ హోర్డింగ్ కుప్పకూలి పక్కనే వున్న పెట్రోల్ బంకు, సమీపంలోని నివాసాలపై పడింది. దీంతో, తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. 60 మందికి పైగా గాయపడ్డారు. చాలామంది అక్కడ చిక్కుకోవడంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

దాదర్, కుర్లా, మాహిమ్, ఘట్కోపర్, ములుంద్, విక్రోలితోపాటు దక్షిణ ముంబైలోని అనేక ప్రాంతాల్లో వర్షంతోపాటు బలమైన గాలులు వీచాయి. థానే, అంబర్‌నాథ్, బద్లాపూర్, కళ్యాణ్ మరియు ఉల్హాస్‌నగర్‌లలో కూడా ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు పడ్డాయి. హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో గాయపడిన అనేక మందిని ఆసుపత్రులకు తరలించి వైద్యసేవలందించినట్లు బృహన్ ముంబై అధికారులు తెలిపారు. మెట్రో, లోకల్ రైలు సేవలకు అంతరాయం కలిగింది. థానే, పాల్ఘర్, ముంబైలలో మెరుపులతో కూడిన ఉరుములు, మోస్తరు నుంచి తీవ్రమైన వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తూ భారత వాతావరణ విభాగం (ఐఎండి) "నౌకాస్ట్ హెచ్చరిక" జారీ చేసింది.

ముంబైలోని శ్రీ జీ టవర్, వడాలా (తూర్పు) సమీపంలో సాయంత్రం 4:22 గంటలకు బర్కత్ అలీ నాకాలోని ఒక మెటల్ స్టీల్ పార్కింగ్ కూలిపోయింది. శ్రీ జీ టవర్ దగ్గర ఉన్న మెటల్ స్టీల్ పార్కింగ్ మొత్తం కూలిపోయిందని, ఆ సమయంలో సమీపంలో ఉన్న దాదాపు 10 వాహనాలు సమీపంలోని రోడ్డు పక్కన నిలిపివేశారని అధికారులు తెలిపారు. ఒక వ్యక్తి కారులో చిక్కుకున్నాడని, అతనిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈదురు గాలులతో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాల కారణంగా మెయిన్‌లైన్, హార్బర్‌లైన్ సబర్బన్ సర్వీసులు నిర్ణీత సమయానికి ఆలస్యంగా నడుస్తున్నాయి. బలమైన గాలుల కారణంగా థానే, ములుండ్ స్టేషన్‌ల మధ్య ఉన్న ఓవర్‌హెడ్ పరికరాల స్తంభం వంగిపోవడంతో సెంట్రల్ రైల్వేలోని సబర్బన్ సర్వీసులు నిలిపివేసినట్లు సంబంధిత అధికారి తెలిపారు.

థానే జిల్లాలోని కాల్వా, మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల చెట్లు కూలడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. నగరంలో ప్రతికూల వాతావరణం కారణంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దాదాపు 66 నిమిషాల పాటు విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసింది. 15 విమాన సర్వీసులను మళ్లించింది.

కేజ్రీవాల్‌ను సిఎంగా తొలగించేందుకు చట్టపరమైన హక్కు లేదు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఎక్సైజ్ పాలసీ కేసులో నిందితుడిగా ఉన్న కేజ్రీవాల్‌ను ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. ఈ అంశంలో తాము జోక్యం చేసుకోలేమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. కాంతి భాటి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తర్వాత ఆయనను పదవి నుండి తొలగించేందుకు చట్టపరమైన హక్కు లేదని తెలిపింది. 'ఎల్‌జి వికె సక్సేనా కోరుకుంటే చర్య తీసుకోనివ్వండి.. మేం మొగ్గు చూపడం లేదని' పేర్కొంది. కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ దాఖలైన పిటిషన్‌ను ఏప్రిల్ 10న ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

నేపాల్ డిప్యూటీ ప్రధాని రాజీనామా

- ప్రభుత్వం నుండి బయటకు వచ్చిన మరో మంత్రి

ఖాట్మండు : నేపాల్ డిప్యూటీ ప్రధాని, మధేషి సీనియర్ నేత ఉపేంద్ర యాదవ్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వానికి తన మద్దతు ఉపసంహరించుకుంటున్నానని ప్రకటించారు. ఇది ప్రచండ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆరోగ్యమంత్రిగా కూడా వున్న యాదవ్ తన రాజీనామా లేఖను ప్రచండకు అందచేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. యాదవ్‌తోపాటూ అదే పార్టీకి అటవీ శాఖ సహాయ మంత్రి దీపక్ కర్కి కూడా రాజీనామా చేశారు. యాదవ్ చైర్మన్‌గా వున్న జనతా సమాజ్‌వాదీ పార్టీ నేపాల్ (జెఎస్‌పి-నేపాల్) రెండు గ్రూపులుగా విడిపోయి సీనియర్ నేత అశోక్ రాయ్ జనతా సమాజ్‌వాదీ పార్టీ అనే పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేసిన వారం రోజుల తర్వాత యాదవ్ రాజీనామా వెలువడింది. కొత్త పార్టీని ఎన్నికల కమిషన్ కూడా గుర్తించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వానికి సహకారాన్ని కొనసాగించడం సాధ్యం కాదని యాదవ్ వ్యాఖ్యానించారు. జెఎస్‌పి-నేపాల్‌కు మొత్తంగా 12మంది సభ్యులున్నారు. చీలిక అనంతరం ఆ పార్టీ బలం 5కి పడిపోయింది. అయినా ప్రధాని ప్రచండ నేతృత్వంలోని పాలక సంకీర్ణానికి మెజారిటీ వుంది. తాజా పరిణామాలు తక్షణమే ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపకపోయినా దీర్ఘకాలంలో ప్రభుత్వ సుస్థిరతపై తీవ్ర పర్యవసానాలు చూపగలవని మాజీ పర్యావరణ మంత్రి సునీల్ మనందార్ వ్యాఖ్యానించారు.



సీతాకోకచిలుక

ఎవరూ కట్టని కోక
ఎంతో చక్కటి సీతాకోకచిలుక
ఎగుర లేని పురుగు పుట్టుక
ఎగిరే అందమైన సీతాకోకచిలుక

కళ్ళు మూసి తెరిచినట్లు రెక్కలు
కోకలో రంగు రంగు చుక్కలు
పట్టబోతే ఆడిస్తాయి రెక్కలు
కదిలే రంగు మారని చుక్కలు

అందమైన సీతాకోక చిలుక రూపం
చూడడానికి ఎంతో అపురూపం
నీ పేరు మీద ఎన్నో సినిమాలు
రాశారు మనోహరమైన గీతాలు

రంగులు మార్చని సీతాకోకచిలుక
చెబుతుంది మనిషికి ఎరుక
గొంగళి పురుగు అంటే చీదరింపు
సీతాకోకచిలుక అంటే ఆదరింపు

గొంగళి పురుగు గూటిలో తపస్సు
మారిన సీతాకోకచిలుకగా యశస్సు
మనిషి నీలోని చెడును మార్చుకో
సీతాకోకచిలుక వలె పేరు తెచ్చుకో!

- పి.బక్కారెడ్డి,
97053 15250.

వడదెబ్బ

రాము అనెడి బాలుడుండె
ఆటలంటె ఇష్టముండె
సెలవులిచ్చినారనుచును
ఎండలోన తిరుగుచుండె

తల్లి చెప్ప వినడాయెను
తండ్రి భయము లేదాయెను
మిత్రులతో వెళ్లి అతడు
మధ్యాహ్నమెంతొ ఆడెను

సూర్యుని ప్రతాపమునకును
వడదెబ్బ మిగుల తగిలెను
తల్లి తండ్రి వెంట రాగ
ఆసుపత్రికిని వెళ్లెను

మందులకు ఖర్చాయెను
అందరిచే తిట్లాయెను
అయ్యో! నా తప్పనుచును
మిగుల బాధపడసాగెను

ప్రాణి కోటి చెట్టు నీడ
విశ్రమించసాగె జూడ
ఎండ బాధ లేకుండా
దొరికె గదా మంచి జాడ.

రాము తాత వచ్చి చూసె
మౌనమంటు సైగ చేసె
ఎండలోన పోవద్దని
హితోపదేశమును చేసె

కోలుకొనెను రాము జూడ
కథలు చెప్పమనుచు వేడ
ఇంటిలోన తాత కథలు
చెప్పసాగె మంచి నీడ

రాము కథలు వినసాగెను
పొత్తములు చదవసాగెను
వాటితోని తెలివి పెరిగి
ఆనందమునూ పొందెను

బాలులార, ఎండ నుండి
మీరే కాపాడుకొండి
అమ్మ నాన్న మాట వినుచు
నీడ పట్టున నుండండి

మొక్కలు మిగుల నాటండి
నీరు పోసీ పెంచండి
చెట్లు ఎక్కువైన వేళ
వేడి ఎంతొ తగ్గునండి!

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి,
99085 54535.

బొమ్మరిల్లు

- బొట్ట జ్యోత్స్న, 5వ తరగతి, ఎంపీపీఎస్, గొంపవానిపాలెం, కె కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.



కె.రేణుప్రియ, 9వ తరగతి, అరవింద హైస్కూలు, కుంచనపల్లి, గుంటూరు జిల్లా.



గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా 'చిన్నారి', 'వేసవి విడిది'గా ముస్తాబవుతుంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.

మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com

- ఎడిటర్

ఆఖరి మ్యాచ్‌లే కీలకం

- కోల్‌కతా మ్యాచ్ రద్దుతో గుజరాత్ ప్లే-ఆఫ్ ఆశలు ఆవిరి
- ఐపిఎల్ సీజన్-17



అహ్మదాబాద్ వేదికగా గుజరాత్-కోల్‌కతా జట్ల మధ్య సోమవారం జరగాల్సిన ఐపిఎల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. దీంతో గుజరాత్ ప్లే-ఆఫ్ ఆశలు ఆవిరయ్యాయి. మరోవైపు కోల్‌కతా 19పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్-17 రసవత్తరంగా మారింది. ఈ టోర్నీలో ప్రతి జట్టుకు చివరి మ్యాచ్‌లు కీలకంగా మారాయి. 2సార్లు టైటిల్ విజేత కోల్‌కతా నైట్‌రైడర్స్(19పాయింట్లు) ఇప్పటికే ప్లే-బెర్త్‌ను ఖాయం చేసుకోగా.. పంజాబ్, ముంబయి, గుజరాత్ జట్లు ఆ రేసు నుంచి ఎలిమినేట్ అయ్యాయి. రాజస్తాన్ (16పాయింట్లు), చెన్నై (14), సన్‌రైజర్స్(14) టాప్-4లో ఉన్నా.. రాజస్తాన్ ప్లే-ఆఫ్‌కు చేరడం ఖాయం. టాప్-2లో ఉన్న రాజస్తాన్ జట్టు పంజాబ్, కోల్‌కతాలలో ఒక్క మ్యాచ్‌లో నెగ్గినా సరిపోతుంది. ఒకవేళ ఓడినా భారీ తేడాతో పరాజయాన్ని చవిచూడకుండా ఉంటే మిగిలిన జట్ల ఫలితాల ఆధారంగా ప్లే-ఆఫ్ బెర్త్ దక్కవచ్చు. ఇక మూడోస్థానంలో ఉన్న చెన్నై తన చివరి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరును తప్పక ఓడిస్తేనే నాకౌట్‌కు చేరుతుంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి రెండు మ్యాచ్‌ల్లో (గుజరాత్, పంజాబ్)పై విజయం సాధిస్తే ప్లే-ఆఫ్ బెర్త్ పక్కా. మెరుగైన నెట్ రన్‌రేట్ ఉండటంతో ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా హైదరాబాద్ నాకౌట్ చేరే అవకాశాలు మెండుగానే ఉంటాయి.

బెంగళూరు, ఢిల్లీ, లక్నోలకు కీలకం..

బెంగళూరు (12), ఢిల్లీ(12), లక్నో(12) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. బెంగళూరు, ఢిల్లీ జట్లకు ఇప్పటికే 13మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఆ జట్లు చివరి మ్యాచ్‌లో నెగ్గినా 14పాయింట్లే ఉంటాయి. ఢిల్లీ చివరి మ్యాచ్‌ను లక్నోతో, బెంగళూరు జట్టు తన చివరి లీగ్ మ్యాచ్ చెన్నైతో ఆడాల్సి ఉంది. ఈ రెండు జట్లు చివరి మ్యాచుల్లో భారీ అంతరంతో మ్యాచ్‌లను ముగిస్తేనే ప్లే-ఆఫ్స్ ఛాన్స్ దక్కనుంది. వీటితోపాటు లక్నోకు ప్లే-ఆఫ్ ఛాన్స్ ఉంది. ఎందుకంటే ఆ జట్టు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. 14న ఢిల్లీతో, 17న ముంబయితో లక్నో జట్టు తన చివరి రెండు మ్యాచ్‌లు తలపడాల్సి ఉంది. ఆ మ్యాచుల్లో గెలిస్తే లక్నో ఖాతాలో 16పాయింట్లు జమ అవుతాయి. దీంతో ఆ జట్టు కూడా ఆ రేసులో ఉండనుంది. లక్నో జట్టు నెట్ రన్‌రేట్‌లో పై రెండుజట్లకంటే బాగా వెనుకబడి ఉంది. లక్నో ప్రస్తుతం -0.769 నెట్ రన్‌రేట్ 7వ స్థానానికి పడిపోయింది. ఈ క్రమంలో మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో భారీ తేడాతో నెగ్గితేనే నాకౌట్ దశకు చేరడానికి అవకాశం ఉంటుంది.

సోమవారం గుజరాత్ జట్టు కోల్‌కతాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఆ జట్టు ప్లే-ఆఫ్ రేసునుంచి నిష్క్రమించింది. ఇక ముంబయి, పంజాబ్ జట్లు 8పాయింట్లతో 9, 10 స్థానాల్లో ఉండి ఇప్పటికే ఎలిమినేట్ అయ్యాయి. ముంబయి జట్టు 17న లక్నోతో... పంజాబ్ జట్టు 15న రాజస్థాన్‌తో, 19న సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇప్పటికే ఎలిమినేట్ అయిన ఈ రెండు జట్లు చివరి లీగ్ మ్యాచుల్లో గెలిచినా వాటి స్థానాల్లో పెద్దగా మార్పు ఉండకపోవచ్చు. **- స్పోర్ట్స్ డెస్క్**

ఐపిఎల్‌లో నేడు

ఢిల్లీ క్యాపిటల్స్ × లక్నో సూపర్ జెయింట్స్
వేదిక: ఢిల్లీ; రా.7.30గం॥లకు

ఈషా, మనులకు పారిస్ ఒలింపిక్ బెర్త్‌లు

- పురుషుల విభాగంలో రిథమ్, అనీష్‌కు కూడా..

భోపాల్: పారిస్ ఒలింపిక్స్‌కు మరో ఇద్దరు భారత షూటర్లు అర్హత సాధించారు. ఎంపి షూటింగ్ అకాడమీలో జరిగిన 25మీ. మహిళల పిస్టల్ విభాగంలో ఈ రెండు బెర్తులు భారత్‌కు దక్కాయి. సోమవారం జరిగిన 25మీ. మహిళల పిస్టల్ విభాగంలో ఈషా సింగ్, మను బకర్‌తోపాటు అనీష్ భన్వాలా, విజయ్ వీర్ సింగ్‌లు కూడా ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల 25మీ. పిస్టల్ విభాగంలో ఇషా అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి ఒఎస్‌టి టి-3లో 43పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక మను 40పాయింట్లతో రెండో స్థానంలో, రిథమ్ సాంగ్వాన్ మూడోస్థానంలో నిలిచారు. ఇక పురుషుల 25మీ. పిస్టల్ కేటగిరీలో అనీష్ భన్వాలా, ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజయ్ వీర్ సింగ్ మొత్తం 36పాయింట్లతో ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకున్నారు.

చిరాగ్-సాత్విక్‌పైనే ఆశలు

నేటినుంచి థాయ్‌లాండ్ ఓపెన్

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఒలింపిక్స్‌కు ముందు భారత షట్లర్లు ఆడే చివరి బ్యాడ్మింటన్ టోర్నీ ఇదే. ఈ క్రమంలో భారత స్టార్ డబుల్స్ ఆటగాలు చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ టైటిల్ చేజిక్కించుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నారు. టైటిల్ నెగ్గిన ఉత్సాహంతో ఒలింపిక్స్‌కు సన్నద్ధం కావాలని భారత డబుల్స్ ద్వయం ఆశిస్తున్నారు. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ ఛాంపియన్, ఆసియా క్రీడల్లో కాంస్య పతకం నెగ్గిన హెచ్‌ఎస్ ప్రణయ్‌పైనా భారీ ఆశలున్నాయి. అలాగే కిరణ్ జార్జి, సతీష్ కుమార్, లక్ష్యసేన్‌తోపాటు మహిళల సింగిల్స్‌లో పివి సింధు ఈ టోర్నీకి దూరం కావడంతో అస్మిత్ ఛాలీహా సింగిల్స్ బరిలో నిలిచింది. కిరణ్ తొలి రౌండ్‌లో చైనాకు చెందిన వెంగ్-హాంగ్-యంగ్‌తో, సతీష్ క్వాలిఫయర్‌తో తలపడనున్నారు. ఇక మహిళల డబుల్స్‌లో 4వ సీడ్ భారత షట్లర్లు తానీషా కాస్ట్రో,-అశ్విని పొన్నప్ప బరిలోకి దిగనున్నారు.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర.
కోల్‌కతా	12	9	3	1	19	1.42
రాజస్తాన్	12	8	4	0	16	0.34
చెన్నై	13	7	6	0	14	0.52
సన్‌రైజర్స్	12	7	5	0	14	0.40
బెంగళూరు	13	6	7	0	12	0.38
ఢిల్లీ క్యాపిటల్స్	13	6	7	0	12	-0.48
లక్నో	12	6	6	0	12	-0.76
గుజరాత్	13	5	7	1	11	-1.32
ముంబయి	13	4	9	0	8	-0.27
పంజాబ్‌కింగ్స్	12	4	8	0	8	-0.42

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; ర: రద్దునె.ర.:నెట్‌రన్‌రేట్

విజయవాడ శాంతినగర్‌లో ఓటు వేసి సిరా చుక్క చూపిస్తున్న సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు దంపతులు

అల్లూరి జిల్లా అరకులోయలో ఓటు వేసిన సిపిఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స

విశాఖ షిప్‌యార్డు హైస్కూల్‌లో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన జగ్గునాయుడు

అల్లూరి జిల్లా రాజవొమ్మంగిలో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు



కర్నూలులోని ఖడక్‌పురలో ఓటు వేసిన సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ దంపతులు

నెల్లూరులో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్

గుంటూరు జిల్లా ఉండవల్లిలో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు

గుంటూరు ఎల్‌బి నగర్‌లో ఓటు వేసిన సిపిఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

కృష్ణా జిల్లా గన్నవరం మండలం ముస్తాబాదలో ఓటు వేసిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

పార్వతీపురం మన్యం జిల్లా సవరకోటపాడులో ఓటు వేసిన సిపిఎం అభ్యర్థి రమణ

బిజెపి అండతో టిడిపి అరాచకం

- ఎన్నికల కమిషన్ తీరు ఏకపక్షం
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర బిజెపి ప్రభుత్వ సహకారంతో టిడిపి రెచ్చిపోయిందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. పొద్దు పొడుస్తున్న రోజు నుంచి పోలింగ్ రోజు వరకు అధికారులను భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. అయినా ప్రజలు జగన్‌ను విశ్వసించి పెద్దయెత్తున ఓటింగ్‌కు వచ్చారని పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలనే అంశంపై ముందుగానే ప్రజలు స్పష్టమైన నిర్ణయానికి వచ్చారన్నారు. అందుకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి పోలింగ్‌లో భయభ్రాంతులు సృష్టించేందుకు టిడిపి కుట్రలు చేసిందని విమర్శించారు. అలాగే లేని ట్రెల్లింగ్ యాక్టును తెచ్చి అబద్ధాలతో కుట్రలు పన్నిందన్నారు. చిత్తూరు జిల్లాలో ఉదయం కత్తిపోట్లతో టిడిపి నేతలు ఈ అరాచక కాండను ప్రారంభించారని ఆరోపించారు. పోలింగ్ బూత్‌ల వద్ద టిడిపి కార్యకర్తలు, గూండాలు రెచ్చిపోయి దాడులు చేశారని అన్నారు. అద్దంకి, పీలేరు, సత్తెనపల్లి, నర్సారావుపేట, మాచర్ల నియోజకవర్గాల్లో హింసాకాండకు దిగారన్నారు. పలు బూత్‌లలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని విమర్శించారు. ఇవిఎంలను ధ్వంసం చేశారని ఆరోపించారు. నర్సారావుపేటలో తమ పార్టీ ఎమ్మెల్యేపై దాడికి తెగబడ్డారని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో టిడిపి చేసిన అరాచకాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా సరిగ్గా స్పందించలేదని విమర్శించారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించిందని అన్నారు.

సమస్యలపై గళమెత్తిన ఓటరు

- ఎన్నికలు బహిష్కరణ - తహశీల్దార్ హామీతో పోలింగ్
- పంచాయతీలుగా గుర్తించాలని గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి - యంత్రాంగం

ఐదేళ్లకు ఒక్కసారి జరిగే పోలింగ్ సమయంలోనైనా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏలూరు జిల్లా దేశవరం గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. రోడ్డువేస్తేనే ఓటు అని ఎన్నికలను బహిష్కరించారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు సౌదీ నుంచి నరసాపురం వచ్చిన ఓటర్‌కు చేదు అనుభవం ఎదురైంది. తన ఓటు లేకపోవడంతో నిరుత్సాహపడ్డారు. గిరిజన గ్రామాలను పంచాయతీలకు ఏర్పాటు చేయాలని ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని పలు గిరిజన గ్రామస్తులు ఆందోళనకు దిగారు.

రోడ్డు వేస్తేనే ఓటు వేస్తామని ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని దేశవరం గ్రామస్తులు ఓటింగ్ బహిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా తాము నడవడానికి దారి లేదని మొరపెట్టుకున్నా, అర్జీలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, తహశీల్దార్ వారి వద్దకు వెళ్లి రోడ్డు వేస్తామని, సమస్యను పరిష్కరిస్తామని చెప్పినా వారు ఓటు వేయడానికి నిరాకరించారు. కలెక్టర్ దృష్టిలో పెట్టామని, రోడ్డు వేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు పోలింగ్‌లో పాల్గొన్నారు.

ప్రత్యేక పంచాయతీ కోసం గిరిజనుల డిమాండ్

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని గిరిజన గ్రామాలకు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేసి ఐటిడిఎలో కలపాలని వంక బొత్తప్పగూడెం, మర్రిగూడెం, తంగేళ్లగూడెం, బిల్లిమిల్లి, కిచప్పగూడెం గ్రామాల ప్రజలు ఓటు వేయడానికి నిరాకరించారు. మర్రిగూడెం, వంకబొత్తగూడెం గ్రామంలో నివసిస్తున్న గిరిజనుల్లో 358 మంది ఓటర్లు ఉండగా వారు పోలింగ్ బహిష్కరించారు. తమ గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేసి ఐటిడి పరిధిలో చేర్చాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం తహశీల్దార్ వారి వద్దకు వెళ్లారు. గిరిజనులంతా కలిసి అధికారులకు వినతిపత్రం అందించారు. ఓటు గ్రామానికి చెందిన ఒకరితో ఓటు వేయించి తహశీల్దార్ వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో గిరిజనులు తహశీల్దార్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. స్థానిక విఆర్‌ఒ అడపా రాంబాబు గిరిజనులతో మాట్లాడి వారిని ఒప్పించారు. గిరిజనులు రాసుకున్న వినతిపత్రాన్ని విఆర్‌ఒ రాంబాబుకు అందించిన అనంతరం గిరిజనులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆందోళన చేస్తున్న ఏలూరు జిల్లా చింతలపూడి మండలం దేశపురం గ్రామస్తులు

వ్యాన్ బోల్తా పడి 18 మందికి గాయాలు

అల్లూరి జిల్లా పెద్దకోట పంచాయతీ పరిధి వేలమామిడి, సీడివలస పాటిపల్లి గ్రామాలకు చెందిన 35 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన బొలెరో వాహనంలో పెద్దకోట పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా కివర్ల ఘాట్ రోడ్డు కుడియా గ్రామ సమీపంలో వాహనం బోల్తాపడింది. 18 మందికి గాయాలవ్వగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.క్షతగాత్రులను విన్నకోట ప్రభుత్వ ఆసుపత్రికి, విశాఖలోని కెజిహెచ్‌కు తరలించారు.

సౌదీ నుంచి వచ్చినా ఓటు లేదు

ఎన్నికల్లో ఓటు వేసేందుకు నరసాపురం పట్టణంలోని 25వ పోలింగ్ బూత్‌లో చినముత్తేవి బాలాజీ శ్రీరామ్ సౌదీ నుంచి ఇండియాకు వచ్చారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లగా..ఓటు లేదని చెప్పడంతో శ్రీరాము షాకయ్యారు. వీసాకు ఇంకా సంవత్సరం ఉన్నప్పటికీ రూ.50 వేలు టికెట్టు తీసుకొని ఇండియాకు వచ్చానని, తీరా ఓటు లేదని చెప్పడంతో బాధేసిందని శ్రీరాము చెప్పారు.

అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు డోలీపై తీసుకొస్తున్న గ్రామస్తులు

పాడేరులో కుండపోత వర్షం

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు కురిసిన కుండపోత వర్షంతో పోలింగ్‌కు అంతరాయం కలిగింది. కొంతమంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోయారు.

ఓటమి భయంతోనే వైసిపి దాడులు

- చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటమి భయంతోనే వైసిపి దాడులకు తెగబడిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. జగన్ అరాచక పాలనకు గుడ్‌బై చెప్పేందుకు తెల్లవారుజాము నుంచే ఓట్లు వేసేందుకు క్యూలైన్లలో ఎదురుచూస్తున్న ప్రజలే నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను మంగళగిరిలోని టిడిపి కార్యాలయం నుంచి చంద్రబాబు పర్యవేక్షించారు. ప్రజల్లో వచ్చిన తిరుగుబాటుతో ఓటమి కళ్లకు కనిపిస్తుండడంతో వైసిపి నేతలు ఎక్కడికక్కడ దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు.

మండుటెండలను లెక్కచేయకుండా తెల్లవారుజాము నుంచే ఓటింగులో పాల్గొనేందుకు పెద్దయెత్తున క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతోందని తెలిపారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసిపి వ్యతిరేక పవనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. తెనాలిలో క్యూలైన్‌లో రమ్మని చెప్పినందుకు ఓటరుపై వైసిపి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గంలో వైసిపి హింసను కట్టడి చేయడంలో స్థానిక పోలీసు అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తూ, ఓటు హక్కును హరిస్తున్న వారిపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెనాలి వైసిపి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఓటరుపై దాడి చేయడం, తక్కెళ్లపాడు పోలింగ్ స్టేషన్ వద్ద ఎస్‌సి మహిళలపైకి గుంటూరు వైసిపి ఎంపి అభ్యర్థి కిలారు రోశయ్య కారుతో దూసుకురావడం దుర్మార్గమని అన్నారు. పుంగనూరు, మాచర్ల, రైల్వే కోడూరు, మైదుకూరు, ఆమదాలవలస, తాడికొండ నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ కూటమి ఏజెంట్లపై దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల చరిత్రలో ప్రత్యేకమైన రోజు

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ఎన్నికల చరిత్రలో సోమవారం ప్రత్యేకమైన రోజు అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. ఓటు వేయడానికి ప్రజలు చూపించిన ఉత్సాహం, వారిలో వెల్లివిరిసిన చైతన్యం చూశాక కొత్త చరిత్రకు ఇది శ్రీకారం అనిపించిందని సోమవారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అరాచకానికి ముగింపు పలికి ప్రజాస్వామ్యం పాలన సాధించుకోవాలనే కసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ప్రతి ఓటరులోనూ స్పష్టంగా కనిపించిందని తెలిపారు. ఒకే రకమైన సంకల్పంతో ఓటు వేయడానికి వందల, వేల కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలు వచ్చారని వివరించారు. రాష్ట్రం కోసం పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ప్రతి ఓటరుకూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు అని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న పరిస్థితులు చూస్తే 80 శాతానికి పైగా పోలింగ్ నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని, ఇది శుభసూచకమని తెలిపారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68